కవిసమ్రాట్
పైడిపాటి సుబ్బరామశాస్త్రిగారు
(పైడిపాటి ఆఫీసు, బెజవాడ)
మద్రాసు వచ్చినారు. పల్లవి హోటలులో బసచేసినారు. ఫోన్ 2694.
బంధువులు, స్నేహితులు, వ్యాపారస్థులు 24-8-46 తేది ఉదయం 8 గంటలనుండి 12 గంటలలోగా మాట్లాడవచ్చును.

ఆంధ్రపత్రిక.

316799

గ్యాండి బెల్టింగ్
అయస్కాంత బెల్టు
లభించగలదు.
VB
వాల్కార్టు బ్రదర్సు

The Andhra Patrika, Madras. } Regd No. 1118. Vol. 33 SATURDAY 24th August 1946 No. 124 వెల ఒకఅణా { Founder: K. Nageswara Rao.

కలకత్తా అల్లరులకు ముస్లింలీగ్‌దే బాధ్యత

బ్రిటిష్ అమెరికన్ పత్రికల విమర్శ

న్యూయార్కు, ఆగస్టు 22: 'లిబరల్' పక్షపత్రిక "పి. ఎం." ఈరోజు ఒక సంపాదకీయవ్యాసంలో 'సామ్రాజ్యఫలం' అనే శీర్షికకింద ఈవిధంగా వ్రాస్తున్నది:

"కలకత్తాహత్యలకు, పాలస్తీనా సంఘర్షణకు సన్నిహితసంబంధం వున్నది. భారతదేశం అంతటిలోనూ అతి పెద్దనగర మనదగిన కలకత్తావీధులలో మూడుపేలశవాలు కుళ్లిపోతున్నవి. దుఃఖభాజనులైన స్త్రీపురుషులను పాలస్తీనా సముద్రతీరాలనుంచి వైస్రాయ్ యుద్ధధూమికి ఏవిధానం బలవంతాన నెట్టివేస్తున్నదే, ఆవిధానమే ఈ కలకత్తా దురంతాలకూ కారణం. ఐతే, ఈ సారి కలకత్తాహత్యలకు కారకులు భారతీయులేగాని, బ్రిటిష్‌వారు కారు. 'విభజించి పాలించు' అనే సూత్రంపై ఆధారపడి ఇప్పటికి రెండు శతాబ్దులనుంచీ పరిపాలన సాగిస్తున్న బ్రిటిష్‌సామ్రాజ్యవాద ఫలితమే ఈ దారుణ హత్యలు."

అమెరికాపత్రిక 'నేషన్' ఇలా వ్రాస్తున్నది: "భారతదేశస్వాతంత్ర్యం లభ్యం కాగలదే ఆశ భారతీయుల రక్తవాహినిలో మునిగిపోవడం దుస్సహమైన విషయం. జిన్నా తన మనస్సును హఠాత్తుగా మార్చుకొనకపోయినా, లార్డు వేవెల్, పండిట్ నెహ్రూలు తలవనితలంపుగా జిన్నా కోర్కెకు ఒప్పుకొనక పోయినా, కొత్తగా ఏర్పడబోతున్న తాత్కాలిక ప్రభుత్వానికి పుట్టుకలోనే సంధి కొడుతుందేమో నని పిస్తున్నది."

లోయంగ్య చిత్రం

సుప్రసిద్ధ వ్యంగ్యచిత్రకారుడు డేవిడ్ లో (ఆస్ట్రేలియన్) లార్డు బీవర్‌బ్రూక్ పత్రిక "ఈవెనింగ్ స్టాండర్డు"లో భారత పరిస్థితిపై ఈ క్రింది వ్యంగ్య చిత్రాన్ని వేశాడు:

పండిట్ నెహ్రూ ఆసీనుడై వుంటాడు. ఆయన ముందు ఒక మేజాబల్ల వుంటుంది. ఆ బల్లచుట్టూ మరికొందరు భారతీయులు వుంటారు. మేజాబల్లమీద 'ఫిల్లీ' అని వ్రాసివుంటుంది. నెహ్రూ కుడివైపున ఒక స్థానం ఖాళీగా వుంటుంది. మేజాబల్లకు

(2 పేజీ చూడుడు)

లీగ్ సభ్యత్వానికి కరీంభాయి రాజీనామా

బొంబాయి విధానంపట్ల తీవ్ర అసమ్మతి

బొంబయి, ఆగస్టు 22: ముస్లింలీగ్ సభ్యత్వానికీ, ముస్లింలీగు ద్వారా తమకు చేకూరిన బొంబయి లెజిస్లేటివ్ కౌన్సిలు సభ్యత్వానికీ సర్ కరీంభాయి ఇబ్రహీం గారు రాజీనామా ఇచ్చారు.

సర్ కరీంభాయిగారు తమనిర్ణయాన్ని ముస్లింలీగు ప్రధానకార్యదర్శికి ఒక లేఖ ద్వారా తెలియజేశారు. బొంబయిలో ముస్లింలీగు కౌన్సిలు ఆమోదించిన విధానం రౌండిల సర్ కరీంభాయిగారు తమ అసమ్మతిని ఈ లేఖలో స్పష్టీకరించారు. ఇలా కూడా తెలియజేశారు. "బెంగాలులో ముస్లింలీగు ప్రత్యక్షపోరాటాన్ని ఇంత అధ్వాన్నంగా సాగించి వేద ముస్లిములను తన పాట్నపెట్టుకొన్నది. ఇప్పుడు జిన్నాగారు పాపం సంపూర్ణవిశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విశ్రాంతికి కారణాలేమిటో ఆయనకే తెలియాలి."

కలకత్తా అల్లరులపై జిన్నాగారు ఇటీవల చేసిన ప్రకటనను విమర్శిస్తు కరీంభాయిగారు ఇలా వ్రాస్తున్నారు. "నేను ఎప్పుడు ఏ ఉపన్యాసం ఇచ్చినా పాకిస్థానే, దాని సాధనకు అనుకూలంగానే ఉపన్యసించాను. దురదృష్టివశాత్తూ జిన్నాగారి మనసు మనదేశంలోవున్న మూడవ పక్షం (బిటిషువారు) పైకిపోవడమేలేదు; వివేచనతో పనిచేయడమే లేదు."

ఆంధ్రదేశంలో పాకీవాళ్ల సమ్మె

విచారణసంఘం నివేదిక సమర్పించింది

చెన్నపురి, ఆగస్టు 22: ఆంధ్రదేశంలో పాకీవాళ్ల సమ్మెనుగూర్చి నియమించబడిన భావ్యం అయ్యంగారి విచారణ సంఘం మద్రాసు ప్రభుత్వానికి నివేదికను సమర్పించింది. రెండు మూడు రోజులలో ప్రభుత్వంవారు దీనికై చర్య తీసుకుంటారని తెలుస్తుంది. 26 వ తేదీన మంత్రివర్గం ఈ విషయాన్ని చర్చిస్తుంది.

బెజవాడలో అరెస్టులు

బెజవాడ, ఆగస్టు 22: బెజవాడలో పాకీవాళ్ల సమ్మెసందర్భమున యిచ్చిన 144 సెక్షనును ఉల్లంఘించినారని బెజవాడ పోలీసువారు 26 మంది పాకీవాళ్లను అరెస్టుచేసిరి. వీరు మునిసిపలు పాకీ బళ్లను, తీసుకువెళ్లనివ్వకుండా అడ్డారని వీళ్లపైన నేరముమోపబడినది.

మరుపెళ్ల చిట్టిగారు, పోతిన గణపతిరావుపాత్రుడుగారు ఆధ్వాన్న సుమారు మూడువందల మంది వలంటీర్లు నాలుగు దినములనుండి వీధులను ఊడ్చుచున్నారు. మరిపిల్ల భ్రమరాంబగారి అధ్వర్యన యేభై మంది ఆడవాళ్లుకూడా ఊడ్చుచున్నారు. బెజవాడలో పాకీవాళ్ల సమ్మె యింకా బిగువుగా వున్నది. స్వ. వి.

నడమంత్రకార్యవర్గరాజీనామా

జాతీయప్రభుత్వస్థాపనప్రకటన ఏక్షణమైనా వెలువడవచ్చునట

ఇండియాకు త్వరలో మారిసన్ ప్రయాణం?

'కేవల్కేడ్' ప్రకటన

క్రిప్స్ బాధ్యతలను స్వీకరించే సూచన

(యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా)

లండన్, ఆగస్టు 22: పార్లమెంటు తిరిగి సమావేశమయేలోపుగా ప్రధాని అట్లీ తన మంత్రివర్గంలో మార్పులు ప్రవేశపెడతాడని నమ్మకంగా తెలుస్తున్నట్లు ఇండియన్ యునైటెడ్ ప్రెస్ రాజకీయ విలేఖరి వ్రాస్తున్నాడు.

బ్రిటిషువారపత్రిక "కేవల్కేడ్" ఇలా వ్రాస్తున్నది:

"కామన్సుసభ నాయకుడు, కౌన్సిల్ లార్డు ప్రెసిడెంటు అయిన హెర్బర్టు మారిసన్ త్వరలో భారతదేశానికి ప్రయాణమై వెళ్లుతున్నాడు. భారతసమస్యాపరిష్కారానికై ఇదివరలో సర్ స్టాఫర్డుక్రిప్స్ నిర్వహించిన ప్రత్యేకబాధ్యతలను ఇకమీద హెర్బర్టు మారిసన్ నిర్వహిస్తాడు. సర్ స్టాఫర్డు ప్రస్తుతం స్విట్జర్లాండులో విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఐతే, ఇకమీద తన బాధ్యతలను మారిసన్ నిర్వహించబోతున్నాడనే వర్తమానాన్ని ఇంకా క్రిప్స్‌కు తెలియజేయలేదని తెలుస్తున్నది."

'కేవల్కేడ్' ప్రకటించిన ఈవార్తను అధికార వర్గాలవారు ధృవపరచడం లేదు.

అసఫాలీ ప్రయాణం

శ్రీనగర్, ఆగస్టు 22: ఢిల్లీకి తక్షణమే రావలసిందని ఆసఫాలీగారికి ఢిల్లీనుంచి అకస్మాత్తుగా ఒక తంతివార్త వచ్చింది. 23 వ తేదీన వీరు బయలుదేరుతున్నారు.

శాఖలవిభజన వివరాలనిర్ణయానికి వేవెల్ - నెహ్రూ సమావేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 23: నడమంత్రపు ప్రభుత్వంలో ప్రస్తుతం వైస్రాయి కార్యవర్గసభ్యులుగా పని చేస్తున్నవారు తమపదవులకు రాజీనామా ఇచ్చినట్లు ఇండియన్ అసోసియెటెడ్ ప్రెస్‌కు తెలుస్తున్నది.

తాత్కాలిక జాతీయప్రభుత్వం ఏర్పడిందనే అధికారప్రకటన ఏ క్షణమైనా జరగవచ్చునని దీన్ని బట్టి భావించడమవుతున్నది. ఈ సాయంత్రం రాష్ట్రపతి నెహ్రూ, వైస్రాయిని కలుసుకున్నప్పుడు, జాబితాలోని పేర్లను ఆఖరు సారిగా పరిశీలించడం, వారికి శాఖలను నిర్ణయించడమూ జరుగుతుందని తెలుస్తున్నది.

నెహ్రూ వైస్రాయిని మళ్లీ కలుసుకుంటాడు

న్యూఢిల్లీ, ఆగస్టు 22: రాష్ట్రపతి నెహ్రూ లార్డ్ వేవెల్‌ను తిరిగి 23.వ తేదీ శుక్రవారంనాడు కలుసుకోబోతున్నట్లు తెలుస్తున్నది.

గాంధిజీకి నెహ్రూ ఆహ్వానం

సేవాగ్రామం, ఆగస్టు23. ఆగస్టు 27వ తేదీన జరిగే కాంగ్రెస్ కార్యవర్గసమావేశానికి హాజరు కావలసిందని కోరుతూ రాష్ట్రపతి నెహ్రూ మహాత్మా గాంధీకి తంతివార్త పంపించాడు.

బర్మా ధాన్యం

డిక్సన్‌గారి సూచనలు

8 పౌన్సుల బియ్యం తగ్గుతుందేమో!

రంగూన్ ఆగస్టు22: గత వర్షఋతువు హీనమైనందున దక్షిణ భారతదేశంలో కలిగిన బియ్యపు కొరవును తీర్చడానికి బర్మానుంచి యేవిధంగా యెంతత్వరితంగా ధాన్యం రవాణా చేయించవచ్చునే విషయాన్ని యాలోచించడానికై మద్రాసు రెవిన్యూబోర్డు సభ్యుడైన డిక్సను గారు రంగూను పోయారు.

దక్షిణ భారత దేశంలో యిప్పుడు 6 వారాలకు సరిపోయే బియ్యపు నిలవలు మాత్రమే ఉన్నాయి. వెంటనే సహాయము దొరకనిచో 8 పౌన్సుల బియ్యపు రేషను నింకా తగ్గించవలసి వస్తుంది. మద్రాసు రాష్ట్రం దిగుమతులపై బాగా ఆధారపడియుంది. బియ్యపురేషనును ఇంకా తగ్గిస్తే అసలురేషను విధానమే తారుమారై దేశంలో కష్టాలు కలుగుతాయి. ఇది వరలో చాలాసాయంచేసిన బర్మా యింకా సాయం చేయగలుగుతుందేమో చూడాలని నేనువచ్చాను. మావంతుకు మేముబర్మా విషయంలో సాయపడగలమో అందుకు సంసిద్ధంగా వున్నాము. బర్మాలో వంట నూనెకు కొరవడిగావుంది. మద్రాసునుంచి అట్టోబరులోగా మేము 12 వేల టన్నుల వేరుశనగనూనె రవాణా చేయగలం. మద్రాసునుండి కొద్దివేల ఉల్లిపాయలూ, వాటి బీజాలూగూడా సప్లయిచేయగలము. ఇందుకు ప్రతిఫలంగా యిప్పుడు మద్రాసులో ప్రాణావసరమైన ధాన్యపు సప్లయి బర్మా చేస్తుందని నమ్ముకున్నాను" అని డిక్సనుగారు పత్రికావిలేఖరితో నన్నారు. అ. ప్రె.

'పైకి నెమ్మదిగా కన్పించినా లోలోపల నిప్పురాజుతూనే ఉంది'

పట్టణపరిస్థితులగురించి కలకత్తాపత్రికలవ్యాఖ్య

కలకత్తా, ఆగస్టు 22: కలకత్తాలో జరిగిన దురంతాలను గురించి విచారించడానికి ఒక విచారణ సంఘాన్ని ఏర్పాటు చేయించవలసిందిగా పయి అధికారులు బెంగాలు గవర్నరును ఆజ్ఞాపించినట్లున్నూ అందువల్లనే ఆయన విచారణసంఘాన్ని ఏర్పాటుచేయడానికి ఆలోచిస్తూ ఉన్నట్లున్నూ రూఢిగా తెలుస్తూ ఉంది.

కలకత్తాలో జరిగిన నరవధలో చచ్చిపోయినవారుకానీ ఘోరముగా దెబ్బలు తిని గాయాలు అయినవారు కానీ మొత్తముపదిహేనువేలవరకూ ఉంటారని స్టేట్సుమన్ పత్రిక 'అంచనావేస్తున్నది. "కలకత్తాలో జరిగిన ఘోరాలకు వెంటనే రాజకీయప్రతీకారము జరగవలెను అని మా అభిప్రాయము" అని స్టేట్సుమెన్ పత్రిక సంపాదకీయ వ్యాసములో వ్రాసింది. ఇందుకు మూడు పద్ధతులను ఆ పత్రిక సూచించింది. 1. బెంగాలు మంత్రివర్గాన్ని బర్తరఫుచేసి 93 వ సెక్షన్‌ను అమలులో పెట్టవలెను. 2. బెంగాలు లీగు మంత్రివర్గము విషయములో జిన్నాగారు వెంటనే స్వయముగా జోక్యము కలుగచేసుకొని మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయవలెను. 3. హిందూ ముస్లిము మిశ్రమ (కొయలిషన్) మంత్రివర్గము ఏర్పడవలెను.

ఈ సందర్భములో అమృత బజారు పత్రిక ఈ విధముగా వ్రాస్తున్నది. "కలకత్తాపయికి నెమ్మదిగా ఉన్నట్టు కనుపించినా లోలోపల నిప్పురవులుకొంటూనే ఉంది. ఉభయపక్షాల నాయకులున్నూ శాంతి నెలకొల్పలేకుండా ఉన్నారు. ఏమంటే దుండగులు కొంతమంది విధ్వంసక ప్రయత్నాలు ఇంకాసాగిస్తూనేఉన్నారు. అందువల్ల నీకు మంత్రివర్గానికిన్నీ పోలీసువారికిన్నీ మిలటరివారికిన్నీ సంబంధము ఏమీలేదని గవర్నరు వెంటనే ప్రకటనము చేయవలెను. నేరస్థులను వెంటనే పట్టుకొనవలెను. దాచిపెట్టివేసిన మారణాయుధాలను సోదాచూచి పట్టుకోవలెను. అల్లరి మూకలు ఎవరో వెంటనే సాంతముగా దర్యాప్తు చేయవలెను."

ఈ రోజు సాయంత్రము జరిగిన పత్రికావిలేఖరుల సమావేశములో ప్రభుత్వాధికారి మాట్లాడుతూ "లూటీ అయిన ఆస్తులను పట్టుకోడానికి పోలీసువారు గట్టిగా పనిచేస్తున్నారు." అని చెప్పినాడు.

కర్ఫ్యూ ఉత్తరువులను గట్టిగా అమలు జరుపుతున్నారు. ఇప్పుడు కొంత ధైర్యం వచ్చినందువల్ల ప్రధాన రహదారులలో బస్సులు సాగుతున్నవి. టాక్సీకారు

2 వ పేజీ చూడుడు

రాజ్యాంగపరిషత్తు సభాభవనపు ఏర్పాట్లు

రాష్ట్రపతి తనిఖీ

న్యూఢిల్లీ, ఆగస్టు22: రాజ్యాంగ పరిషత్తు సమావేశానికి ఏర్పాట్లు జరుగుతున్న కౌన్సిల్ లైబ్రరీ భవనాన్ని ఈరోజు పండిట్ నెహ్రూ చూశాడు. కర్జన్ రోడ్డులోని అమెరికన్ హాస్టలుభవనాన్ని రెండు రోజులక్రితం చూశాడు. రాజ్యాంగ పరిషత్తు సభ్యులకు వసతి సౌకర్యాలనిమిత్తం ఈహాస్టలు భవనంలో ఏర్పాట్లు జరుగుతున్నది.

యుగస్లావియాకు అమెరికాతుదిసందేశం

సంతృప్తికరమైనసమాధానంరాకుంటే భద్రతాసంఘానికి ఫిర్యాదు

'మాదేశంమీదకు ఇతరదేశాల విమానాలువస్తే ఇలాగే జరుగుతుంది'అని యుగస్లావ్‌ప్రతినిధి

వాషింగటను, ఆగస్టు 22: యుగోస్లావియాప్రభుత్వపు పోరాట విమానములు ఇటీవల రెండు అమెరికను విమానాలమీద ఫిరంగులను కాల్చి క్రిందకు పడగొట్టెను. అందుకు తగిన సమాధానమును 48 గంటలలో యివ్వవలసినదిగా కోరుతూ యుగోస్లావియాప్రభుత్వానికి అమెరికాప్రభుత్వమొక సవాలు పత్రమును పంపెను. నేడు దయం 7 లేక 8 గంటలమధ్య యీసవాలు యుగోస్లావియాకు చేరనని తెలియుచున్నది. అతి రహస్య సాంకేతిక పదములతో వ్రాయబడిన సందేశమగుటవల్ల దానిని సుగ్రాహ్యమగు భాషలో వ్రాయుటకు 3 లేక 4 గంటల వ్యవధికావాలి. ఏమైనప్పటికీ శనివారము 24 తేదీ ఉదయము 10 లేక 11 గంటలకు అమెరికావారిచ్చిన 48 గంటల వ్యవధికాలము తీరిపోవును. అప్పటికి యుగోస్లావియా ప్రభుత్వపు ప్రత్యుత్తరము అమెరికావారికి చేరనియెడల, తగాదా వ్యవహారము సంయుక్త రాజ్యమండలియొక్క భద్రతా సంఘమునకు నివేదించడమగును.

ఈ వ్యవహారమును భద్రతా సంఘమునకు నివేదించినయెడల యుగోస్లావియా ప్రభుత్వము అందుకు భయపడదని పారిసులోని శాంతిమహాసభకు వచ్చిన యుగోస్లావియా ప్రతినిధివర్గంలోని ఒక సభ్యుడు అన్నాడు.

ప్యారిసులోని శాంతి సభలోని వ్యవహార పరిష్కారము ఇటలీకి అనుకూలముగా కొనసాగునట్లుగా జేయుటకై యుగోస్లావియా మీదుగా అమెరికను విమానాలు యుగోస్లావియానుసైనికాధికారులుతమపై ఫిరంగులను కాల్చునట్లుగా పురికొల్పి యీ పని చేయించినవని యీ యుగోస్లావియను ప్రతినిధి అన్నాడు.

అమెరికా పంపిన సవాలు పత్రమును మార్షలు టిటో నిరాకరించవచ్చునని ప్యారిసులోని ప్రతినిధులు అనుకొనుచున్నారు. యుగోస్లావియా ప్రభుత్వముయొక్క అభిప్రాయము నిర్ధారణగా తెలియుటవల్ల యీ ప్రతినిధి యిలా చెప్పలేదు. శాంతి మహాసభకు వచ్చిన యుగోస్లావియా ప్రతినిధివర్గముయొక్క నాయకుడైన ఎడ్వర్డు కార్డెల్‌గారు యుగోస్లావియాకు ఉపప్రధానిగా నున్నారు. వీరితో సంప్రతించుటవల్లనే పై విషయములను చెప్పగల్గిరి.

భద్రతాసంఘము సోమవారం సమావేశమగును

యుగోస్లావియా ప్రభుత్వము అమెరికాకు సంతృప్తికరముగా జవాబు యివ్వనియెడల ఈ తగాదా వ్యవహారమునుగూర్చి చర్చించుటకై సోమవారమునాడు భద్రతా సంఘము సమావేశమగునని తెలియుచున్నది.

భద్రతాసంఘములో అమెరికా ప్రతినిధిగానున్న హెర్షెల్ జాన్‌సన్‌గారు అమెరికా ప్రభుత్వపు ఆర్డింగు విదేశాంగ కార్యదర్శియైన డీన్ ఆచిసనుగారితో అరగంటసేపు యీ విషయమై చర్చించిరి. ఈ వ్యవహారం భద్రతాసంఘమువద్దకు విచారణకు రాక తప్పదనియు భద్రతాసంఘము వరకు రాకుండా నివారించుటకు వీలులేదనియు హెర్షెల్ జాన్సనుగారు అన్నారు.

అమెరికను విమానంలోని ప్రయాణికుల విడుదల

యుగోస్లావియాలో ఆగస్టు 9 వ తేదీని పడగొట్టబడిన అమెరికను విమానాలలోని ప్రయాణికులు యుగోస్లావియాలో నిర్బంధితులుగా ఉంచబడిరి. వారిప్పుడు విడుదల చేయబడిరని జర్మనీలోని అమెరికనువార్తా సంఘము నేటిరాత్రి ప్రకటించెను.

త్వరలోనే మళ్లీ యుద్ధం?

యుగోస్లావియాకు అమెరికా తీవ్రఆక్షేపణ: లండన్ పౌరవర్గాల అభిప్రాయాలు

[లండియన్ యునైటెడ్ ప్రెస్]

లండన్, ఆగస్టు 22! "యుద్ధం వస్తున్నదా? త్వరలోనే రేపో మాపో రాబోతున్నదా?" ప్రతి సాధారణపౌరుడూ ఈ ప్రశ్నలనే నేడు చాలా తీవ్రంగా ఆలోచిస్తున్నాడు. చర్చిస్తున్నాడు.

శాంతిస్థాపనకు పారిస్‌నగరంలో వివిధ దేశాల రాజనీతిజ్ఞులు సమావేశమై తర్జన భర్జనలు సాగిస్తున్నారు. సరిగా ఇదేసమయంలో, పారిస్ శాంతిమహాసభ ప్రయత్నాలను భగ్నం చేయడానికే సేమోనన్నట్లుగా, యుగోస్లావియా ప్రభుత్వం తమ ఘోభాగాలపైకి వచ్చిన అమెరికన్ విమానాలపై ఫిరంగులుకాల్చి కిందికిపడగొట్టింది.

యుగోస్లావియా ఈవిధంగా ప్రవర్తించినందుకు అమెరికాప్రభుత్వం ఆగ్రహపరవశమై తీవ్రమైన ఆక్షేపణలను తెలియజేసింది. ఈ ఆక్షేపణల ఫలితంగా మళ్లీ యుద్ధం సంభవించకూడదనే అందరూ ఆశిస్తున్నారు. ఐతే, ఇందులో ఒకవిషయంమాత్రం వున్నది. తమ ఆక్షేపణలను యుగోస్లావియా అతి తేలిగరుసుగా సమాధానం ఇచ్చినందుకు మాత్రం అమెరికా మహా తీవ్రంగా ఆలోచిస్తున్నట్లు లండన్‌లోని అమెరికన్ వర్గాలవారు అభిప్రాయపడుతున్నారు.

అమెరికా సైన్యశాఖ ప్రధానోద్యోగులు అందరూ సంయుక్తసమావేశం జరిపి యుగోస్లావియా సంఘటననుగురించి చాలా జాగ్రత్తగా ఆలోచించి, పరిస్థితిని పరిశీలిస్తున్నట్లు లండనుకు ఇప్పుడేవచ్చినవార్త ఒకటి తెలుపుతున్నది.

యెడిటరేనియన్ రంగంలో బ్రిటిషు అమెరికన్ సంకీర్తనకా సైనికబలాలను ఎక్కువచేసే విషయమై వీరు చర్చించినట్లు వినవస్తున్నది.

ప్రస్తుతం పారిస్‌శాంతి సమావేశంలో అమెరికా ప్రతినిధిగా పాల్గొంటున్న విదేశమంత్రి జేమ్స్ బైరెన్స్ ప్రెసిడెంటు ట్రూమన్‌తో ట్రాన్స్-అట్లాంటిక్ టెలిఫోనుమీద సంభాషిస్తూ పరిస్థితులన్నిటినీ సమగ్రంగా నివేదించాడని తెలుస్తున్నది.

డార్డినెల్సు సమస్య

ధర్మాకు టర్కీజవాబు

అంకారా, ఆగస్టు 22: డార్డినెల్సు జలసంధికి సంబంధించిన మాంట్రూ ఒడంబడికను సవరించుటకు నల్లసముద్రతీర రాజ్యాలవారుమాత్రమే సమావేశమై చర్చించవలెనని రష్యాచేసిన సూచనను టర్కీప్రభుత్వం ఆమోదించుటలేదని తెలియజేయుచు రష్యాకు టర్కీ జవాబు వ్రాసినది.

రష్యాయున్నూ టర్కీయున్నూ జాయింటుగా డార్డినెల్సుపై అధికారం వహించుటకుకూడా టర్కీ అంగీకరించలేదు

మాంట్రూ ఒడంబడిక సవరణ విషయమై ఆ వ్యవహారానికి సంబంధించిన రాజ్యములన్నియు కలిసి సమాలోచన చేయవలెనని కోరినది.

బ్రిటిష్ రాయబారితోను అమెరికా రాయబారితోను కలిసి సంప్రతించినమీదటనే బల్కీప్రభుత్వం యీ రీతిగా ప్రత్యుత్తరమును రష్యాకు వ్రాసినది.

డార్డినెల్సు రక్షణ సమస్యకుగల ప్రాచ్యమునకేగాక, ప్రపంచానికి అంతకును మౌలికముఖ్యమైన సమస్యయని అమెరికా ప్రెసిడెంటు ట్రూమనుగారు అన్నారు.

కనుక డార్డినెల్సు వ్యవహార విషయములో అమెరికాసుకూడా బాధ్యతకలదు. ఈ వాక్కును అమెరికా విడనాడుకొనజాలదు.

పిల్లల భయం

మద్రాసు, ఆగస్టు 23: పిల్లలను యెత్తుకపోతున్నారనుభయం 22 వ రాత్రి మదరాసులో రెండు చావులకు కారణమయింది. కనియమ్మను కోవిల వీధియం దొక విద్యార్థిని కొట్టినందికి, పెరంబూరిలో వేరొకనిని అవమానంతో కొట్టినందికి, గడ్డిబండిలో గడ్డితీసికొచ్చి వేసిరి.

● పూచీ ●
మర్యాదగల సేవ ● శీఘ్ర పరిష్కారము
ఫ్రీయిండియా జనరల్ యిన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్,
దాని చేయు స్వదేశము.
హెడ్డాఫీసు: కొచ్చిన్.
అగ్ని, జీవితం, కోకా, ప్రయాణం, మోటారు, దనిజారి పరిహారపు భీమాల విషయమై మాతో సంప్రతించుడు.
మద్రాసు ఆఫీసు:
11, లింగిచెట్టివీధి, జార్జిటౌన్, మద్రాసు.
బ్రాంచీలు:
కలకత్తా, బొంబాయి, ఢిల్లీ, లాహోరు, పాట్నా, కాశీ, అజ్మీర్, ఆగ్రా, కరాచీ. సింహళములో గూడ పనిచేయుచున్నది.

శ్రీ ఆనందభవన్
నెం. 16, ఆదియప్పనాయకన్ వీధి, బి. టి. మద్రాసు.
కాఫీ & భోజనహోటల్
పరిశుభ్రమై - దివ్యమైన - బహుళరుచిగల - భోజనము పెట్టబడును.
ఉ॥ 9-30 నుండి మ॥ 2-30 వరకు రా॥ 6 నుండి రా॥ 8-30 వరకు
సుఖనిలయమైనదివ్యమైన కాఫీ, ఫలహారములు దొరకును. స్త్రీలకు ప్రత్యేక స్థానము.
టిపార్టీలకు సప్లయి చేయబడును.

గంటల పంచాంగం

వ్యయ సం॥ శ్రావణ బ॥ ద్వాదశి 1946 సం॥ ఆగస్టు 24 శనివారం.

శ॥ ద్వా ప 8 34 ఘడి ప 12-5 వర్జ్యం రా 7-36 ల 9.6 కు.

బ॥ త్రయో॥ ఆగస్టు 25 ఆదివారం

ఆ॥ త్రయో॥ ఉ 6-22 ఏస్యా చతు తె 4-20 పుష్య ప 10-40 వర్జ్యం రా 10-49 ల 12-21 కు.

ఆంధ్రపత్రిక

వ్యయ సం॥ శ్రావణ బ॥ ద్వాదశి శనివారము

రాష్ట్ర ఆహార సమస్య

రాష్ట్ర ఆహారపరిస్థితి నానాటికి విషమించుచున్నది. నాలుగు మాసముల క్రితము ప్రధాని ప్రకాశంపంతులుగారు 1946 అక్టోబరులోపున ఎప్పుడైనను, ఈ రాష్ట్రము కేవలము దిగుమతి యగు ధాన్యము మీదనే ఆధారపడవలసిన స్థితి ఏర్పడవచ్చునని హెచ్చరించిరి. ఎంత జాగ్రత్తగ వ్యవహరించినను, ఆహారశాఖ ఎంత సమర్థముగ పనిజేసినను ఈ స్థితి అనివార్యమనికూడ తెలిపియుండిరి. ఇట్టి ప్రకటనలద్వారా అధికారులు ప్రజను దారుణక్షామమును ఎదుర్కొనుటకు కొంతవరకు తయారుచేయ కలిగిరేగాని, ప్రజలు ఆక్షామబాధకు గురికాకుండునట్లు తమ ఆచారముల ఆహార విధానముల మార్చుకొనునట్లు చేయలేకపోయిరి. రాష్ట్రప్రభుత్వమువారు చేయ కలిగిన దంతయు చేసిరి. కాని చేయవలసినదంతయు చేయలేదు.

అధిక ధరాపేక్షవలన గాని, లేక రానున్న విషమ పరిస్థితులకు ముందునుండి జాగ్రత్తపడుట యవసరమను భావముతోగాని నిలవ చేసిన ధాన్యమును రైతులనుండి ప్రభుత్వమువారు సంగ్రహింపకలిగిరి. గత వారము ఆహారశాఖా కార్యదర్శి తెలిపిన అంకెలు బోనస విధానము విఫలము కాలేదని రుజువు చేసినవి. కాని ఇందువలన రాష్ట్ర ఆహార సమస్య పరిష్కారము కాలేదు. ఇక రాష్ట్ర రైతాంగమునుండి ప్రభుత్వము సంగ్రహింపగల ధాన్యము ఏమీ లేదనియే చెప్పవచ్చును. ప్రభుత్వమువారి అంచనాలకు మించియే ధాన్యము లభ్యమైనవి. అయితే అధికధరలు వచ్చినవని కొందరు తమ ధాన్యమును యావత్తు, కేవలము తమ కుటుంబముల అవసరములకు మాత్రమె ఉంచుకొని, విక్రయించియుండవచ్చును. ఇందువలన గ్రామములలోని పంటదారులుగాని ప్రజలకు ముందు ముందు గింజ దొరకక పోవచ్చును. పల్లెప్రజలె ఎక్కువగ క్షామమునకు బలికావలసి రావచ్చును. రాష్ట్రమును మొత్తముగ పల్లె, పట్నమను భేదము లేక ఒకటిగనే పరిగణించి ప్రభుత్వము వారు ఆహారధాన్యముల పంపకమును చేయవలసియున్నది. ఈ సందర్భముననే గోధుమల సప్లయి, వినియోగపద్ధతుల ప్రచారమును ప్రభుత్వమువారు పరిశీలించి, ప్రస్తుత విధానమును కొంత పరిస్థితి మార్చుకొనవలసియున్నది.

గోధుమ, జొన్నలతో ఆహార వస్తువుల తయారు చేయుటను గురించి రాష్ట్ర ప్రభుత్వమువారు విరివిగ ప్రచారము చేయుచున్నారు. ఇందునిమిత్తము దాదాపు అయిదారులక్షలు వినియోగింపదలచినారు. ఇది అనవసరపు ఖర్చు అనక తప్పదు. గోధుమ పదార్థముల తయారు చేయుటకును, వాడుక చేయుటకును అవసరమైన ఇతర పదార్థముల ధరలు కంట్రోలు చేయబడలేదు. పాలు, వెన్న, నెయ్యి మున్నగునవి పేద ప్రజలకు, ప్రస్తుతము అందుబాటులో లేవు. వాటిని చౌకధరలకు ప్రజకు విక్రయించుటకు ఏర్పాట్లు చేసిన ప్రయోజనకరముగ నుండగలదు. ఇంతవరకు అట్టి విధానమును అనుసరింపనందుననే ప్రజలు గోధుమ రేషన్‌ను తీసుకొనుటలేదు. గిడ్డంగులందు గోధుమలు పనికిరానిస్థితిలో పడియుంటున్నవి. ప్రచార ఖర్చును తగ్గించి, ఆ ధనమును, అవసరమైన మరికొంత ధనమునుకూడ ఇందు నిమిత్తము వినియోగించుటవసరము.

గత మేమాసములో ప్రధాని ప్రకాశంపంతులుగారు 1946 డిసెంబరు ఆఖరువరకు పరిస్థితి ప్రమాదకరముగ నుండుననిరి. కాని మొన్నటి ప్రకటనలో 1947 ఫిబ్రవరి వరకు కూడ పరిస్థితులు ఇదే విధముగ నుండునని తెలిపిరి. ఎప్పటికప్పుడు రాష్ట్ర ఆహారస్థితిని ప్రజలకు తెలియజేయుట స్తనియమైన విధానమె. కాని అందువలన పరిస్థితులలో ఎట్టిమార్పు రాజాలదు. ఈ రాష్ట్రము క్షామమునకు గురిఅయిన అందుకు కేంద్రప్రభుత్వానిదే బాధ్యతయని రాష్ట్రప్రభుత్వము చెప్పవచ్చును. బాధ్యత నిర్ణయమైనంత మాత్రమున ప్రజల బాధలు తొలగవు.

ప్రజల ఆహార విధానము, పద్ధతి, లభ్యమగుచున్న పదార్థముల కనుగుణముగ మార్చుటకు ప్రభుత్వమువారు ప్రయత్నము చేయవలెను. అందులకు గ్రామ ఆహారసంఘములు ఉపయోగపడగలవు. కాని ఈసంఘములు సమర్థముగ పనిచేయుచున్నట్లు కన్పించదు. అనేక గ్రామములందు సంఘములె ఏర్పడలేదు. ఏర్పడిన ప్రాంతములందు లక్ష్యమును వదలి రాజకీయవ్యవహారములందు జోక్యము కలిగించుకొనుచున్నట్లు శాసనసభ్యులు పలువురు విమర్శించిరి. ఈ గ్రామసంఘములు సవ్యముగ వ్యవహరించిన ప్రమాదతీవ్రత నైనను తగ్గింపవీలు కాగలదు. ప్రధాని ఇందును గురించి ప్రత్యేకశ్రద్ధ తీసుకొనవలసియున్నది.

రైతులకు ప్రభుత్వంవారు 16 బోనస్సుల బియ్యం రేషన్ ఇచ్చి ఉన్నారనీ, కాని రైతాంగము, తమకు తాముగా, 2 అవున్సులో 4 అవున్సులో తగ్గించుకొని, ఆ మొత్తమును విక్రయించవలసిందని ఆహార శాఖా మంత్రి రాఘవమీనన్‌గారు మొన్నటి చర్చ సందర్భమున విజ్ఞప్తిచేసినారు. ఆలోటును భర్తీచేయుటకు వారికి గోధుములను సప్లయి చేయుదురా? పల్లెలందు ధాన్యము పండించువారి రేషనుకును, రేషన్ ప్రాంతములందుండు ఇతరుల రేషనుకును ఇంతటి వ్యత్యాసము ఉండుట అవసరమా? పంటదారులు 12 అవున్సుల బియ్యమును నాలుగు అవున్సుల గోధుమను వినియోగించుకొన నిష్టపడుట లేదా? రాఘవమీనన్‌గారు ఈప్రశ్నలకు సమాధానము చెప్పలేదు. తమ మిగులుధాన్యమును ఇతరులకొరకు విక్రయించి వేసిరనుటకు సందేహము లేదు. ప్రధాని ప్రకాశంగారే ఈ విషయమును అంగీకరించిరి. రాష్ట్ర ప్రజల రక్షణకు రైతాంగము అవసరమైన త్యాగము చేయుటకు వెనుకీయదు. ప్రభుత్వము తో సహకారము చేయుచునే యున్నారు. తగిన ఏర్పాట్లు చేసిన రైతులు మరికొంత ధాన్యమును కూడ విక్రయింపగలరు. కాని బోనస్‌ను అనుసరించి రైతులు తమ ధాన్యమును విక్రయించి వేసిన తరువాత మిగిలినధాన్యము వారికి జనవరి 1947 వరకు 16 బోనస్సులవంతున చాలినంత గ ఉన్నవా? అధికారులీ విషయమైకూడ కొంత ప్రయత్నము చేయవలెను.

నగరంలో కార్మికుల ప్రదర్శనాలు

పోలీసు ఉత్తరువు ధిక్కారం

ప్రజలను పోలీసులు బలవంతంగా చెదరగొట్టడం

మదరాసు, ఆగస్టు 23: కార్పొరేషను పనివారి సమ్మెయడల సానుభూతిని తెలిపేందుకుగాను రాష్ట్రీయ ప్రేడుయూనియను కాంగ్రెసు ఆదేశం అనుసరించి నిన్న మదరాసు నగరంలో వివిధ కార్మికుల సమ్మెజరిగింది. ట్రాముపనివారు, బి. అండ్ సి. మిల్లుపనివారు యింకా యితర కర్మాగారాల పనివారు సమ్మెచేశారు. విద్యార్థులు యీ సమ్మెలో పాల్గొనలేదు. బస్సులు యథాప్రకారం సాయంత్రంవరకు నడిచినయి. కాని ఆతరువాత అల్లరుల భయంవల్ల మోటారు బస్సులు అగిపోయినయి. అన్ని ప్రాంతాలలో సాయంత్రమయ్యేసరికి జనులు తండోపతండములుగా వస్తూ అక్కడక్కడ రాళ్లు మున్నగునవి రువ్వి అల్లరులు చేసినట్లు వార్తలు తెలిసినయి.

ఆనెగవని ప్రాంతంలో కార్మికులు సమ్మెలో చేరాలని ఒక కమ్యూనిస్టు స్త్రీ యస్. యస్. రుక్మిణి అను నామె చెప్పిన మాటలను వారు లెక్కచేయనికారణమున ఆమె ఆగ్రహించి వారిపై పాదరక్షలను ప్రయోగించినదట. పోలీసులు ఆమెను అరెస్టు చేసిరి.

పీపుల్సుపార్కులో 144 సెక్షను అతిక్రమించి 200 మంది సభ జరుపటానికి యత్నించగా పోలీసులు వారిని బలవంతంగా చెదరగొట్టిరి.

సెక్రిటేరియటువద్ద అల్లరి

సెక్రిటేరియటువద్ద కూడా యీ సమ్మెదార్లు వచ్చి మంత్రులయు, యితరులయు మోటారుబండ్లను పోనీకుండా ధరనా కూర్చున్నారు.

ప్రతిరోజు సాయంత్రం 6 గంటలకు ముగిసే అసెంబ్లీ సభ 5 గంటలకే ముగింపబడినది. ఆ సమయమాచి సమ్మెదార్లు గోలచేయ సాగారు.

శాసనసభ్యులు పోలీసులు ఎంతవేడినప్పటికి వారు బయటికిపోలేదు. పోలీసులు బలమును ప్రయోగించి అక్కడివారిని చెదరగొట్టారు. వారు ప్రతీకారంగా పోలీసులపై రాళ్లు పడవేశారు. ఒక యం. యల్. ఏ. కు 12 యేండ్ల బాలికకు పోలీసుసార్జెంటుకు దెబ్బలు తగిలాయి.

తిరువల్లిక్కేణి సముద్రతీరంలో

తిరువల్లిక్కేణి సముద్రతీరంలో, ఆంధ్రోనీపిళ్ల, పి. పాలచంద్రమీనన్ యింకా కొందరు 144 సెక్షను నుల్లంఘిస్తూ సభలో ఉపన్యసించారు. సభ కొంతసేపు సాగిన మీదట పోలీసు ఉద్యోగివచ్చి సభ జరుపుట అక్రమంగాన ప్రజలు చెదరిపోవాలని హెచ్చరించాడు. ప్రజలు అప్పటికి ఇళ్లకపోయినందున మలబారుపోలీసులు అశ్రువాయువును ప్రయోగించి జనసమూహమును చెదరగొట్టినారు పలుచోట్ల గుంటరులు పోలీసు బండ్లమీద రాళ్లు రువ్వుతూ అల్లరిచేశారు. బిస్ హౌస్ పోలీసుస్టేషనుమీద రా. 8-30 గంటలకు కొందరు రాళ్లురువ్వారు. అల్లరి ఎక్కువై పోయేస్థితిలో పోలీసులాఠీలు తుపాకీప్రేల్చడం జరిగింది. తరువాత ఎట్టి క్షోభలే కుండా జనులు చెదరిపోయిరి.

మొత్తంమీద అన్ని స్థలాలలో దాదాపు 12 పోలీసు బంట్రోతులకు గాయాలు తగిలాయి. 9 మంది జనులు లాఠీదెబ్బలుతిన్నారు. వారు జనరలు ఆసుపత్రిలో చికిత్సపొందినారు. రాత్రి 9 గం. టలపై అల్లరులు శాంతించినవి.

ఉద్యోగుల మార్పులు

హెచ్. అహమ్మదుసాహేబు, వి.ఎం. ప్రభాకరను నాయకులుగార్లు జిల్లా మునసబుగ నియమింపబడిరి.

పోలీసుల జీతాలు

ఎక్కువచేయడం గురించి అసెంబ్లిలో ప్రశ్నలు

మదరాసు, ఆగస్టు 23. నేడు అసెంబ్లీ ప్రారంభం కాగానే ఆర్ స్వామినాథను గారు నిన్న చర్చలో అగ్యతుని నిర్ణయం గూర్చి "అనవసరమయిన ఆశలు కల్గించుచున్నారను" మాటలు వారికాక్షేపణీయ మగునన్నచో ఉపసంహరించుకొందునని, అది తనకేకాక యితరుల అభిప్రాయం కూడ అట్లేయున్నందున అట్లంటినని చెప్పిరి.

ప్రధాని:-ఆట్టిపదములు వ్యాఖ్యానాలు లేకుండా ఉపసంహరించుకొని క్షమాపణ కోరాలి.

స్వామినాథనుగారు అట్లే క్షమాపణ కోరినపిదప ప్రశ్నోత్తరాలు జరిగినవి.

మలబారు స్పెషల్ పోలీసు

మలబారు స్పెషలుపోలీసు 1921 లో మలబారునందు విప్లవం అణచివేయబడిన పిదప, ఆ ప్రాంతాల శాంతి కాపాడుటకు ఏర్పాటుచేయబడింది. అప్పటినుండి రిజర్వుపోలీసుకి వశంకాని అసాధారణ పరిస్థితులందు యితరప్రాంతాల గూడ ఉపయోగించబడుచున్నదని ప్రధాని పట్టాభిరామయ్యగారికి ప్రశ్నోత్తరంగా చెప్పిరి. దాన్ని రద్దుచేయుటగూర్చి ఆలోచిస్తున్నాంఅని సలాంగారికి బదులుచెప్పిరి. ప్రతిజిల్లాలో త్రొత్తగ యీ పోలీసు శిబ్బంది ఎక్కువ చేయుచున్నారా, తిరుచునాపల్లిలో సమ్మె అణచుటకు పంపిరా యని పి. వెంకటేశ్వర్లుగారు ఉపప్రశ్నలువేయగా అనుప్రశ్నకు సంబంధించినవి కావని అధ్యక్షుడు నిరాకరించెను.

పోలీసు కనిస్టేబుల జీతాలు 16-4-46 తేదీన వృద్ధిచేయబడినవి. ప్రభుత్వోద్యోగులలో రూ 200 లోపువారందరి జీతాలు సవరించుటకు మంత్రుల ఉపసంఘం నియమించబడినది, అని ప్రధాని సలాంగారికి బదులు చెప్పిరి.

సలాం:—సమ్మెలు ఎక్కువయినందున పోలీసుల జీతాలు ఎక్కువ చేస్తారా?

ప్రధాని:—ఆకారణంవల్ల కాదు

పోలీసువారికిమాత్రం ముందుగా ప్రత్యేకంగా ఎక్కువ చేయమనియు, అవసరమయితే ఆ యా పరిస్థితులనుబట్టి ఆ యా శాఖలకు ఎక్కువచేయబడుననియు, ప్రత్యేకంగా పోలీసుశాఖనుగూర్చియే విచారణ చేయవలసిన అవసరం లేదనియు ప్రధాని హమీదుఖానుగారికి బదులుగా చెప్పిరి.

1942 సంవత్సరమున కొందరు పోలీసు ఆఫీసరులకు జాతీయోద్యమమును అణచినందుకు జీతాలతంతరకు సెలవారీ గ్రాంటు లిచ్చిరి. అట్టివారినిగూర్చి స్పష్టంగా తెలిపినచో యిపుడు రద్దుచేయుదురాయని వెంకటసుబ్బయ్యగారడిగిరి. అంతయెక్కువగ ఆశింపరాదని ప్రధాని బదులు చెప్పెను.

ఆహారం విలువ

భారతీయ ఆహారంయొక్క సత్తువను ఆరోగ్య ప్రదాయతనుగూర్చి విచారింపఒక అసిస్టెంటు డైరక్టరును ఒకబోటరగతి హెల్తు ఇనస్పెక్టరులు యిద్దరిని నియమించితిమి. వారు కూనూరులో పనిచేయుచున్నారని రుక్మిణమ్మగారు ఎం. ఎ సలాంగారికి బదులు చెప్పిరి.

ఆహారంయొక్క విలువను ఆయుర్వేద రీత్యా వేరుగను, అల్లోపతిక రీత్యా వేరుగను విచారింపరనియు, శాస్త్రయుక్తంగా పరిశోధింతురనియు హమీదుఖానుగారి ఉపప్రశ్నకు బదులు చెప్పిరి. ఈ శిబ్బంది పరిశోధనలయొక్క నివేదికలు ప్రచురింపబడును

అన్వర్:-ఇడ్లీయొక్క ప్రత్యేక విలువ కనుగొందురా?

మంత్రి:-ఆహారంలో అది ముఖ్యమైన భాగమగుటచే కనుక్కోవచ్చునని నవ్వుతు చెప్పిరి.

రాయలసీమలో కరువు స్థిరంగా నుండుటచే ఎక్కువమంది చనిపోతున్నారు. అచటి ఆహారవిలువ కనుగొందురాయని వెంకటసుబ్బయ్యగారడుగ చావు సంఖ్య అంత యెక్కువగానున్నట్లు తెలియదని మంత్రిగారనిరి.

మాతృభాషద్వారా బోధ

తమిళం, తెలుగు, మళయాళం, కన్నడ భాషలు గాకుండా ఇతర భాషలవారికి వారి మాతృభాషద్వారా విద్యాబోధకు ప్రభుత్వంవారు ఏర్పాటు చేస్తున్నారా అని హెచ్. ఎన్. హుస్సేన్ సాహెబ్ గారు అడిగినదానికి సమాధానంగా ప్రాంతీయభాషలలో బోధకు ఏర్పాటు చేస్తున్నామని విద్యాశాఖామంత్రి చెప్పారు. తమిళదేశంలో తమిళంలోనూ, తెలుగు దేశంలో తెలుగులోనూ బోధజరుగుతుంది. తెలుగుదేశంలో కొన్నిచోట్ల ముస్లింలకు ఉర్దూలో చెబుతున్నారు.

సలాం: ఆంధ్రదేశంలోని ముస్లిందరి మాతృభాష ఉర్దూ కాదా?

స: అందరికీ ఉర్దూ కాదని నాకు వచ్చిన వార్త

అబ్దుల్ హమీద్ ఖాన్: సమగ్రంగా విచారణచేసి తెలుసుకోవడం మేలుకాదా?

స: అవసరం నాకు కనిపించదు.

అన్వర్ సాహెబ్: వారు నూట్లా డేది ఉర్దూయేనని తెలిసిన పండితులు అభిప్రాయమిస్తే ఒప్పుకోరా?

స: కొందరి అభిప్రాయాలు యథార్థములుకావు.

బేగంఅమీరుద్దీన్: మామూలు పాఠశాలలో ఉర్దూ బోధించటంలేదా?

స: ముస్లింస్కూళ్లలోనే ఉర్దూ బోధిస్తున్నారు. లేనిచోట ప్రాంతీయభాషే.

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు: (తెలుగులో మాట్లాడుతూ) పాఠశాలల్లో హిందూస్తానీ బోధించడంసంగతి ఏమైంది? ఎంతవరకు వచ్చింది? ఏం చేస్తున్నారు.

గౌ॥ అవినాశలింగం: (భాషాసాంకర్యంతో) తమిళ-ఇంద క్వశ్చెన్లై-ఎరయిజ్-ఆ-ఇల్లే సర్ (నిరగబాటు వుంది).

అన్వర్: సంస్కృతి అనేది ఉన్నది వారు ఇతర సంస్కారాలను గౌరవించడం సంస్కారవరత్వము కాదా (నవ్వు).

స: ఆప్రశ్నకు ఆస్కారంలేదు.

శ్రీ నివర్తి: నంద్యాల హైస్కూళ్లలో తెలుగుపండితుడు ముస్లింఅని, తెలుగులో గ్రంథాలు వ్రాశాడనీ మంత్రిగారికి తెలియునా?

స: కావచ్చు.

ఎం. ఎ. సలాంగారు ఆహారమంత్రిని యిట్లా ప్రశ్నించారు.

ప్ర:— పండ్లరకాలేమైన ప్రస్తుతము యీరాష్ట్రంనుంచి యితర రాష్ట్రాలకు రవాణా అగుచున్నవా?

స:—ఔను. యుద్ధంపూర్వం పండ్ల ఎగుమతి యీ విధంగా నుండెను.

అరటిపండ్లు ముఖ్యంగా మైసూరు హైదరాబాదు మున్నగు స్థలాలకు 9184 టన్నులు చీనా పండ్లు పైనూరు కొచ్చిన్ మున్నగుచోట్లకు 658 టన్నులు మామిడిపండ్లు రంగూను మలక్కా ఉత్తర ఇండియాలకు 23119 టన్నులు పులుసు నిమ్మకాయలు 4212 టన్నులు.

ఆ ఎగుమతులు యిపుడు చాలాతగ్గింది.

పండ్లు చెడిపోయే పదార్థం కాబట్టి వాటిని ఎగుమతి విషయమై ఎట్టి ఆంక్ష విధించం. ఎగుమతికి అవకాశం యివ్వబడెను. చెన్నరామ్రంలో ఆహారసమస్యను తీర్చుటలో తోడ్పడే పండ్లను యిపుడు ఎగుమతిచేయడం లేదు.

జిల్లా పరిపాలన చర్చ

మదరాసు, ఆగస్టు 23: మదరాసు అసెంబ్లీ యీవారి ఉదయం 11 గంటలకు స్పీకరు శ్రీ జే. శివషణ్ముగంగారి అధ్యక్షతను సమావేశమైనపుడు ప్రశ్నోత్తరాల అనంతరం రెవిన్యూమంత్రి శ్రీ కే. ఆర్. కరంత్‌గారు జిల్లా పరిపాలన చిల్లర ఖర్చులకు రు 36969300 గ్రాంటు కావాలని ప్రతిపాదించారు.

ప్రతిపక్ష నాయకుడు మహ్మద్ ఇస్మైలుగారు వంద రూపాయల కోతను ప్రతిపాదిస్తూ ఉద్యోగుల జీతాల విషయమై ప్రస్తావింపబోగా మంత్రి కరంత్ గారు లేచి ఆ విషయం యింతకుముందే సాంగోపాంగముగా చర్చించియుండబట్టి తిరిగి చర్చించడం అవసరముకదా యని స్పీకరును అడిగారు. ఆ విషయమై ప్రస్తావన అనవసరమని స్పీకరు తెలిపాడు

ఇస్మైలుగారు అనంతరం యీల్లా పలికారు. చదువు విషయంలో ముస్లిములు కొంత వెనుకబడియుండే విషయం నిజమే. అయిననూ విద్యావంతులైన ముస్లిములు యితర సంఘాలవారికి ఏమాత్రం తీసిపోరు. ఉద్యోగాల నియామకాల విషయంలో ఏ అభ్యర్థులు తగియుందురనే విషయం నిర్ణయించడం అధికారుల దృష్టిపై ఆధారపడియుండును. ఈ విషయంలో ఎట్టి పిర్యాదులు లేకుండా చేయుటకు ప్రభుత్వంవారు తలపెట్టాలి.

రాష్ట్రంలో పలురకాల కొలతలున్నాయి. అన్నిచోట్లలో ఒకే విధమైన కొలతలు ఉండునట్లు పాటిని క్రమపరచాలి. ముస్లిముల మతాభిప్రాయములనొచ్చింపకుండా మసీదులు, యితర సమూహప్రార్థన స్థలాలవద్ద సంగీతవాద్యాలు జరగకుండునట్లు ఏర్పాటుచేసి హిందూ ముస్లిం మత వైషమ్యాలకు కారణమును తొలగించాలని కోరుచున్నాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వరులుగారు కోతను బలపరస్తూ యిల్లా నుడివినారు. జిల్లా ఉద్యోగస్థులలో ముఖ్యంగా టెక్స్టైలు ఉద్యోగస్థులలో లంచగొండితనం చాలా ప్రబలియున్నది. ప్రతి ఉద్యోగి ఆర్జనంతా లెక్కదీసి ఎవరిద్దనైనా వారు తమ జీతంలో సామాన్యంగా నిలవ చేసుకోగల ధనంకంటె ఎక్కువఉండేట్టయితే ఆ సొమ్మునంతా ప్రభుత్వపరమొనర్చుటకు ఒక విచారణ కమిటీ నియమించాలి. ఇట్టిచర్యలనే లంచగొండితనం అణచివేయనగును.

వ్యవసాయదార్ల యిబ్బందులు పోగొట్టు ఎస్టేటుభూముల చట్టం సవరించాలి.

ధాన్యనేకరణ పనిజరిపిన గ్రామోద్యోగులకు యిచ్చునట్లు ప్రకటింపబడిన బోనసులు వారికి యింకా అందలేదని పిర్యాదులు వచ్చియున్నవి. వాటిని విచారించి పరిష్కరించవలెను.

ఆంధ్రకు ప్రత్యేక రేడియో

ఆంధ్రదేశానికి, మలబారుకు ప్రత్యేక రేడియో స్టేషనులు ఏర్పరచాలి.

లీగ్‌దే బాధ్యత

(1-వ పేజీ తరువాయి)

పై ఎత్తున శవాలు గుట్టలు గుట్టలుగా పడివుంటవి. రాంబంగులు మొదలైన పక్షిజాలం వాటిమీద ఎగురుతుండే ఘోర దృశ్యం కనబడుతుంటుంది. ఒక వ్యక్తి ఆ కలకత్తాదృశ్యాన్ని చూస్తుంటాడు. అతడే జిన్నా. ఈ వ్యంగ్యచిత్రానికి క్రింద "హాజరు కాని వారిలో..." అని వ్రాసి వున్నది.

"ముస్లింలీగ్‌దే బాధ్యత"

లండన్ వారపత్రిక 'న్యూస్టేట్స్‌మన్ అండ్ నేషన్' కలకత్తా దురంతాలను గురించి ఇలా వ్రాస్తున్నది. "కొత్త కేంద్ర ప్రభుత్వం ఏర్పడగానే పండిట్ నెహ్రూను చిక్కులలో కొన్నిటికి కలత్తాను యుద్ధరంగంగా మార్చివేసిన దురంతాలనుబట్టి గ్రహించవచ్చు. ముస్లిం హంతకులు లారీల సైతం సాధించగలిగారు. కత్తులతో బాకులతో తయారైన నగరంలోని హిందూ నివాసాలపై ప్లాన్ ప్రకారం ముట్టడులు సాగించగలిగారు. జనాబ్ జిన్నా మరికొంత మంది ముస్లింలీగు నాయకులు చివరకు శాంతిని వాంఛిస్తు ప్రకటనలుచేస్తే చేసివుండవచ్చు. బహిరంగపరచకపోతే ఈ ఘోరదురంతాలకు అధిక బాధ్యత లీగ్‌పై వేయడమే సబబు. భవిష్యత్తులో అరాజకం, రక్తపాతం రాకుండా చేయడమే రేపు ఏర్పడబోయే కొత్త కేంద్ర ప్రభుత్వం పరిష్కరించవలసిన ప్రథమ సమస్య అవుతుంది.

తాత్కాలిక కేంద్ర ప్రభుత్వంలో 5 స్థానాలు ముస్లిం లీగుకు యివ్వదలచినట్లు కాంగ్రెస్ అధ్యక్షుడు నెహ్రూ బొంబాయిలో జిన్నాకు తెలియజేశాడు. జిన్నా దాన్ని నిరాకరించాడు. కాబట్టి, భారతి స్వాతంత్ర్య స్వరూప నిర్ణయం తొలి సమావేశాలలో ముస్లింలీగ్ సహకారం చూపదని తేలిపోయింది."

"పలుకులు: చేష్టలు"

'న్యూస్ క్రానికల్' పత్రిక ఇలా వ్రాస్తున్నది: "శత్రుపక్షాల నాయకులు, బాధ్యతారహితంగా పలికిన పలుకులకు, చేసిన చేష్టలకు ఫలితాలను గ్రహిస్తారన్న దొక్కటే కలకత్తా దురంతాలవల్ల కలిగే ప్రయోజనం. ప్రత్యక్షపోరాటాన్ని ప్రబోధిస్తూ తాను ఇచ్చిన ఉపన్యాసం ఎంత ఆవేశంతో కూడుకొందో జిన్నా బహుశా గ్రహించవచ్చు.

కాంగ్రెస్ పైనకూడా ఈ క్షణంలో గురుతరమైన బాధ్యత వున్నది. కొద్దిగానో, గొప్పగానో ముస్లిముల విశ్వాసాన్ని చేకూర్చుకొనండే, వారి సహకారం లేనిదే రాజ్యాంగసమస్యా పరిష్కారం ఎంత అసంభవమైన విషయమో కలకత్తా అల్లరులనుబట్టి కాంగ్రెస్ నాయకులు కూడా గ్రహించవచ్చు. ఈ రెండు గుణపాఠాలను నేర్చుకున్నట్లయితే, ఈ విధంగా కొన్ని వేలమంది ప్రజలను బలిపెట్టడం వృథా కాలేదనే భావించవచ్చు."

కలకత్తా పరిస్థితి

1-వ పేజీ తరువాయి

లున్నూ బయలుదేరుతున్నవి. చాలా దుకాణాలు తెరుస్తున్నారు. ఆయా ఆఫీసులు కొద్ది సిబ్బందితో పని చేస్తూ ఉన్నవి. భద్రత విషయము పోయి బాధానివారణ సమస్య ఇప్పుడు తలఎత్తుతూ ఉంది. నగరము లో ఆయా ప్రాంతాలనుంచివచ్చిన కాందిశీకులు ఒక లక్షమంది ప్రభుత్వ శిబిరాలలో ఉన్నారు.

హావుర్‌స్టేషన్ నుంచి రైలుబండ్లలో కలకత్తానుంచి వెళ్లిపోతున్నవారి సంఖ్య ఏమీ తగ్గలేదు. కలకత్తానుంచి వెళ్లిపోయే వారి సౌకర్యముకోసము స్టేషన్ ప్రాంతాలలో ఒక శిబిరాన్ని ఏర్పాటుచేసినారు. ఉత్తర విచారణకోసము వెళ్లిపోయేవారి చిరునామాలు అన్నీ విచారించి తెలుసుకొంటున్నారు. కూలిపోయిన ఇండ్ల విషయములోనూ తగులపడిపోయిన ఇండ్ల విషయములోనూ భారతదేశరక్షణ శాసనముకింద ఇచ్చిన అధికారాన్ని వినియోగించి ప్రజలకు ధైర్యము కలగచేయవలసిందిగా కలకత్తా నగరాభివృద్ధి సంఘాధ్యక్షుడికి ప్రభుత్వమువారు ఉత్తరువులు జారీచేసినారు," అని ప్రభుత్వాధికారి తెలియచేశారు. హుగ్లినదిలో శవాలు తేలుచున్నవనీ వాటి నితీసివేయవలెనని ఒకరు సలహాఇచ్చినారు. అందుకు ప్రభుత్వాధికారి సమాధానము చెపుతూ "ముందుగా వీధులలో ఉన్న శవాలను తీసి మట్టిచేయుడము ముఖ్యావసరము" అని చెప్పినాడు.

భూమి అడుగున ఉండే జలదారులలో శవాలు కొట్టుకొని వచ్చినందువల్ల జలదారుల పంపింగు సాధ్యము కాకుండాపోయింది. ఆ శవాలను బ్రహ్మాండము అయిన కష్టముతో తీసివేసి పంపింగు సాగిస్తున్నారు. కలకత్తా నగరము అంతా స్తంభించి పోయినప్పటికిన్నీ పంపింగు పని మనుష్యులు మారకుండా నాల్గు రోజులున్నూ చేసినారు.

నగరవీధులు ఊడ్చడానికి నిన్నటిదినము మిలటరీ బందోబస్తుతో 12 లారీలు బయలుదేరినవి. ఊరేజున మిలటరి బందోబస్తుతో 90 లారీలను పంపించడానికి వీలు అయింది. ఈపనికి మిలటరి చాలా తోడుపడుతున్నది. కార్పరేషను పనివారికి మిలటరి కూలీలను సాయి యిచ్చినారు. రేపు ఇంకా యెక్కువ మంది వీధులు దాసుచేయడానికి పంపించే ఏర్పాటు జరుగుతున్నవి.

కలకత్తా నగరవీధులు కడిగే కొద్దిగా జులుగా ఆగిపోయింది. ఆ పని వెంటనే ప్రారంభించమని చీఫ్ ఇంజనీర్‌కు న్నూ జిల్లా ఇంజనీరుకు న్నూ ఉత్తరువులు చేసినారు వీధులు కడగడము రేపు జరుగుతుందని అంటొంటున్నారు. కార్పరేషను వారు శవాలను మట్టిచేయడానికి అన్ని సదుపాయాలూ చేసినారు. కాని శవాలను మట్టిచేయడము అంత సులభసాధ్యమైన పనిగా కనిపించడములేదు. ఈ శవాలను తగులచేయడము కన్నా డయమండ్ హార్బర్ అవతలకు తీసుకొని పోయి సముద్రములో పారవేయడము ఉచితమని కార్పరేషన్ వారు సలహా యిచ్చినారు. కాని ప్రభుత్వమువారున్నూ పోలీసువారున్నూ అందుకు ఒప్పుకొనలేదు.

నిన్నటిరోజున శరత్‌బోసుకు కాస్తలో గండము తప్పిపోయింది. బోసు నిన్నటిదినము కలకత్తా శివారు గ్రామాలకు సంక్షోభము సంభవించిన ప్రదేశాలకు సుహ్రావర్దీ ఇంకా ఇతర హిందూ ముస్లిం నాయకులతో ఒక మోటారు కారులో వెళ్లినాడు. అక్కడచేరిన పెద్దసమూహానికి శాంతముగా ఉండవలసిందని కారులో నిలుచుని ఉపన్యసిస్తున్నాడు. మంచి వేగముతో ఒక లారీ వచ్చి బోసుఉన్న కారును గుద్దిపోయింది. అదృష్టవశాత్తూ బోసుకున్నూ ఆకారులో ఉన్న యితరులకున్నూ ప్రమాదము సంభవించలేదు. ఆ లారీని పట్టుకోడానికి పోలీసువారు దస్తీ చేస్తున్నారు.

లండన్, ఆగస్టు 22: కలకత్తాసంక్షోభములో బ్రిటీషు పటాలంలో ఎవరున్నూ హతులుకాలేదనిన్నీ ఒక్క భారతీయ సోల్జరుకు మాత్రం కొద్దిగాయాలు అయినవనిన్నీ అధికారి ప్రకటన యిచేసినారు.

గవర్నమెంటు ప్రెస్ వర్కర్లసమ్మె వాయిదా

గవర్నమెంటు ప్రెస్ వర్కర్లు తమ సమ్మెను యీ నెలాఖరువరకు వాయిదా వేశారు.

శ్రీ కోటిరెడ్డి గారు

గౌ॥మంత్రి కె. కోటిరెడ్డి గారు 29, 30 తేదీలందు నెల్లూరులో నుందురు.

కృషారిశ్రమం డిప్టీ డైరక్టరు

వి. ఎస్. చిత్రి గారు, పశుశాల శాఖ (కృషారిశ్రమం) డిప్టీడైరక్టరుగ రిటైర్డ్ అయి పైయి మంపబడిరి.

జమీందారీ చట్టాలు

జమీందారీలను ఎత్తివేయుటకు ఇండియా మంత్రి అనుమతి కావాలికనుక వీలుండదని ప్రధాని ప్రకాశంగారు అసెంబ్లీలో తెలిసినట్లు కొన్ని పత్రికలు ప్రకటించి విమర్శించినవి. అది సరికాదని ప్రభుత్వవర్గములందు తెలుపబడుచున్నది.

జమీందారీలను నష్టపరిహారమిచ్చి రద్దు చేయుటకన్న ముందుగ జమీందారీ బిల్లు ప్రవేశపెట్టి శిస్తు చాలతగ్గించుట రయితులకే శ్రేయస్కరం. ఏమన తరువాత నష్టపరిహార మొసంగునపుడు, యీతగ్గింపబడిన శిస్తు ప్రకారంగియివ్వవచ్చును. కనుక ముందుగ శిస్తు తగ్గించు చట్టం శాసనస

వేలంప్రకటన

విశాఖపట్నం సబార్డినేటు జడ్జికోర్టు
ఫైల్ E. P. 54/44 O. S. 6/32.

ట్రాన్సుఫరీ డిక్రీ హోల్డరు: శ్రీ రాజా కోకర్లపూడి నారాయణ గజపతిరాజుగారు
జడ్జిమెంటు డెట్టరు: (1) శ్రీ కంటుభుక్త కన్నమ్మగారు చనిపోయినది. (2) యామణిధూమణరావు పురపు మాణిక్యం (3) శ్రీ కంటుభుక్త శివనాధరావు. (4) శ్రీ కంటుభుక్త సుంపస్వామి పురపు విశ్వేశ్వరరావు.

ఈ నెంబరు డిక్రీ పైకము, ఖర్చులు

దర్శిలావడ్డీ, మొత్తము సుమారు 40,000-0-0 లు (సుమారు నలుబదివేల రూపాయలు) రాబట్టే నిమిత్తము జడ్జిమెంటు డెట్టర్సు తాలూకు, విశాఖపట్నము జిల్లా, గొలుగొండ తాలూకా నర్సీపట్నము సబ్ డి॥లో చేరినట్టిన్నీ, సాలీనా రూ 878-6-6లు పేషుకషున్ను రూ 410-4-9 లు ల్యాండ శెస్సున్నూ, రూ 205-2-5 లు యెడ్యుకేషను శెస్సున్నూ, చెల్లుతూ వున్నట్టిన్నీ, చెరువులు, కాలాల్సు, మరామ్మత్తుల వగయిరాలు నిమిత్తము సాలీనా 304-0-0 మూ॥లు ఖర్చులు అయేటట్టిన్నీ, సాలీనా రూ 2861-6-6 లు గోసురాబడిన్నీ, రూ 1068-8-10 లు సెట్టురాబడి కలిగినవంటిన్నీ, నారాయణరాజుపేట సహితమయిన, బయ్యవరం యెస్టేటులో చేరినట్టిన్నీ యి 383-50 సెంట్లు మెట్టున్నూ యి 238-00 యకరములు పల్లమున్నూ యి 124-50 సెంట్లు బంజరున్నూ యి 54-00 యకరములు చెరువులు గల్గినట్టిన్నీ, మొత్తము పరిమితి యి 800-00 యకరములు గల్గినట్టిన్నీ, మెట్ట పల్లము, బంజరు భూములలో జడ్జిమెంటు డెట్టర్లయొక్క యావత్తు right title and interest 18-10-46 తేదిన పగలు 11 గంటల లగాయతు హైకోర్టువారి సమక్షమున వేలము వేయబడును. సర్కారుపాట రూ 2వ,000-0-0 లు గాన వలసువారు ఆ సరికి హాజరుఅయి సదరు వేలములో పాడుకొనవచ్చు నని యిందుమూలముగా తెలియపర్చడమయినది. సదరాస్తి నిరూరించి యింకనూ భోగట్టా కావలసినయెడల డిక్రీ హోల్డరు అడ్వకేటు ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

పాండురంగి నరసింగరావు,
ట్రాన్సుఫరీ డిక్రీ హోల్డరు అడ్వకేటు.
6-8-46. అగ్రహారం వీధి, విశాఖపట్నం.

పార్వతీపురం స్పెషల్ అసిస్టెంటు ఏజంటువారి కోర్టులో
A. O. S. 60/29. E. P 10/1946

వాదిగారు: శ్రీ కురుపాం జమీందారువారు
ప్రతివాదులు: అడ్డాకుల గీరినాయుడు వగైరా

ఈ నెంబరు ప్రతివాదులు తా॥

పార్వతీపురం తా॥ మంగళాపురం గ్రామంలో యున్న ముస్తాజరీ పల్లం యి 4-0 లున్ను పార్వతీపురం తా॥ బొడ్డిడిగ్రామంలో యున్న జన్నిమాన్యం యి 4-0 లు పల్లమున్ను ప్రొక్లమేషన మరణులకు లోబడి 10-9-46 తేదిన మంగళాపురం బొడ్డిడిగ్రామములలో పై కోర్టువారి వల్ల నియమించబడ్డ వుద్యోగస్థులు ద్వారా వేలం కాబడు నని యిందు మూలంగా ప్రచురపరచడమయినది.

పార్వతీపురం. 10-8-46. } ఏ. జగన్నాధం డిక్రీ హోల్డరు తరఫు ప్లీడరు.

మెండరు

మద్రాసు పోర్టు ట్రస్టు
స్ప్రింగ్ హౌజ్ రోడ్ గేటు

నెం 5 వద్ద రిఫ్రషుమెంటు స్టాలు లీజుకు, సీలుచేసిన టెండర్లు, దినవు సంతకదారునిచే 1946 ఆగస్టు 31-వ తేది మధ్యాహ్నము 12 గంటలవరకు తీసికొనబడును. టెండరు మరకులు స్వయముగా అడిగి ట్రస్టు ట్రాఫిక్ మేనేజరుగారి వద్దనుండి పొందవచ్చును.

G. P. ALEXANDER.
ఛేర్మన్,
20-8-1946. మద్రాసు పోర్టు ట్రస్టు.

అమ్మకము

పెద్దమొత్తములలో మేలిరకపు గుడారపు గుడ్డలు, ఉన్నిజముకానాలు, కోట్లు, జెర్సీలు, చొక్కాలు, సూలు దుస్తులు, ఏరో స్కాట్సు, ఎం, టి. భాగములు, 40/45, 30/33 తదితర కెపాసిటీల కంటెయినర్లు, పెట్రస్ అండు నాన్ ఫ్రెట్రస్ మరియు ఉక్కు స్కాట్సు, ఎలక్ట్రిక్ కేబుల్సు, మున్నగు ఉపయోగకర సామానులు, మదరాసు ఆవడిలోని ఎస్. ఎస్. డి వద్ద ఆగస్టు 31-వ తేది ఉదయము 10 గంటలకు డి. ఆర్. సి. (డి) వారి యిన్స్పెక్షన్ అనుసరించి వేలము వేయబడును.

ముర్రేస్, మదరాసు.

ల్యాంపులు

నమ్మకమైన "టిలీ" లాంపులను కొనుడు.
ఇంగ్లండులో తయారైనవి.
చక్కని కాంతితోవెలిగే లాంతరు. ఇంటా, బయటా, తుపానులో వాడవచ్చును. వీరుపడ్డా పరవాలేదు.
RADHA KANTO DOSS & SONS LTD.,
211, Old China Bazar Street, Calcutta.

రెవెన్యూ బోర్డు

రద్దును గూర్చి అసెంబ్లీలో ప్రశ్నలు

అడ్జర్నమెంటు తీర్మానం త్రోసివేశారు

చెన్నపురి, ఆగస్టు 22: మదరాసు అసెంబ్లీ నేడు స్పీకరు జె శివషణ్ముగం పిళ్లైగారి అధ్యక్షతను 11 గం॥లకు సమావేశమైంది. ప్రశ్నల కాలానంతరం పైదాపేట మున్నగు ప్రాంతాల్లో పోలీసుల అత్యాచారాలను, 144 సెక్షను అమలు గూర్చి పి. వెంకటేశ్వర్లుగారిచ్చిన అడ్జర్నమెంటు తీర్మానాన్ని అధ్యక్షులు త్రోసివేస్తూ దీన్ని లేవదీయండి పోలీసు డిమాండు క్రింద చర్చించవచ్చునన్నారు.

ప్రత్యేకపోరాటదినాన ప్రతిపక్ష నాయకుని అడ్జర్నమెంటు తీర్మానంపై మాట్లాడనిచ్చి తమను మాట్లాడనివ్వరేమని వెంకటేశ్వర్లుగారు అనగా తామెవ్వరినీ మాట్లాడనివ్వరాదని స్పీకరు అన్నాడు.

వెంకటేశ్వర్లుగారు:—మళ్లీ మళ్లీ మాట లాడబోగా సభ్యులు 'ఆర్డరు' 'ఆర్డరు' అని కూర్చోబెట్టారు.

సార్జెంట్ల జీతాలు

శ్రీ దొరయరాజపాండ్యన్ గారి ప్రశ్నకు సమాధానంగా ఆంగ్లో ఇండియనుంచే సార్జంట్లను ఎన్నుకోవాలనేది లేదనీ, ఇండియన్లకు, ఆంగ్లో-ఇండియన్లకు జీతాలలో తేడా లేదనీ, యూరోపియన్లకుమటుకు వేరుజీతాలు ఉన్నవన్నారు.

అబ్దుల్ సలాం: ఇండియన్లజీతాలు, ఐరోపియనులని సమం చేస్తారా?

ప్రధాని: ఆలోచిస్తాము.

కల్లూరి సుబ్బారావు: నాన్ ఇండియన్లలో ఆంగ్లో-ఇండియన్లు వస్తారా?

ప్రధాని: గౌరవసభ్యునిప్రశ్న వారికే తెలియాలి.

శ్రీ నివర్తి: ఐ.ఎన్.ఎ. వాళ్లను తీసుకుంటారా?

స: ఆలోచిస్తున్నాము.

గుర్రపు పందేలు

లాశాఖమంత్రి కె. భాస్యం గారు గుర్రపుపందేలు నిషేధించేవిషయం ఆలోచనలో ఉన్నదని ఎన్. ఎస్. వరదాచారి గారి ప్రశ్నకు చెప్పారు.

అన్వార్ సాహెబ్: ఎంతకాలం ఆలోచిస్తూంటారు? (నవ్వు)

స: అవసరం ఉన్నంతకాలం.

శ్రీ పి. నటేశన్: బడ్జెమగ్రాసులోనే ఉన్నాయా ఈ రేసులు?

స: గౌరవసభ్యునికి బాగా తెలుసును.

రెవెన్యూ బోర్డు

రెవెన్యూబోర్డు రద్దు చేసే ఆలోచన ఇప్పటిలో లేదని రెవెన్యూ మంత్రి కె. ఆర్. కరంత్ గారు సలాంసాహెబుగారికి చెప్పారు.

సలాం: దాన్ని రద్దుచేస్తామని కాంగ్రెసువారు ఎన్నికల ప్రమాణంలో చెప్పలేదా?

స: నాకు తెలియదు.

పోకర్: మరి ఎప్పుడు ఆలోచిస్తారు?

స: సమయం వచ్చినపుడు.

మొహిద్దీన్ కుట్టి: సమయము ఎప్పుడు వస్తుంది (నవ్వు)

స: అవసరం వచ్చినప్పుడు (నవ్వు)

అన్వార్ సాహెబ్: రెవెన్యూ డిమాండుపై మాట్లాడిన ప్రతి సభ్యుడూ ఈబోర్డును రద్దుచెయ్యాలని చెప్పలేదా?

స: చెప్పారు. మాకు తెలుసు.

మొహిద్దీన్: మరి ప్రయోజనం?

స: ఆలోచిస్తున్నాము.

ప్ర: ఎంత కాలం?

స: దాన్ని స్థాపించి 140 ఏళ్లు పైగా అయింది. కొంతకాలం పడుతుంది.

పోకర్: పాతవన్నీ అంటే ప్రభుత్వానికి గౌరవమా?

స: ఆ అభిప్రాయం సరిగాదు.

మొహిద్దీన్ కుట్టి: బోర్డు రద్దుచేస్తామని ప్రధాని చెప్పారే?

ప్రధాని: ఈవిషయమై ఏదో చేస్తాం. ప్రస్తుతం ఆలోచనలో ఉంది.

రహదార్లశాఖ

రహదారిశాఖ ఎందుకు స్థాపించారు, అదనపుఖర్చు ఎంతఅని మునగాల పట్టాభిరామయ్యగారి ప్రశ్నను ఎన్.ఎస్. వరదాచారిగారు అడ్డగా హైవేస్ మంత్రి భక్తవత్సలంగారు ఇల్లాచెప్పారు: జిల్లాబోర్డు ప్రెసిడెంట్లు, ఇంజనీర్ల సదుద్దేశ్యాలు బాగానేఉన్నా, రోడ్లను సరిగ్గా ఉంచలేకపోతున్నారు. అందుకు కారణం, విద్య, ఆరోగ్యం మున్నగు ఖర్చులు తట్టుకోలేకనే స్థానికసంస్థలు రోడ్లనుఆధ్వాన్న స్థితిలో ఉంచుతున్నారనీ అడ్వయిజర్ల ప్రభుత్వంవారు అభిప్రాయపడ్డారు. అందువల్ల రోడ్లను ప్రభుత్వంవారు తీసుకుని కేంద్ర పరిపాలనక్రింద యుద్ధానంతర కార్యక్రమంగా నడువవలసుకున్నారు. ఈ విధంగా రాష్ట్రానికి, జిల్లాలకు పరస్పరమూఅవసరమైన రోడ్లపొడవు 10 వేల మైళ్లు. అందువల్ల 1946 ఏప్రిల్ నుంచి స్థానిక సంస్థలనుంచి ప్రభుత్వంవారు వీటిని తీసుకొని హైవేస్ శాఖను ఏర్పరిచారు.

ఇందుకుగల లోకల్ బోర్డులకు మూలధనిష్టట్టంక్రింద టోలుగేట్ల పరిహారం ఇతర విధాల ఇచ్చేడబ్బు తగ్గించారు. ఈవిధంగా అయితే స్థానికసంస్థలు ఇతర విషయాలకై హెచ్చు శ్రద్ధనహించడానికి వీలు అవుతుందని ఎంచారు.

ఈ శాఖక్రింద రూ 104 లక్షలు ఖర్చు పాలీనా అవుతుంది. 1947 ఏప్రిల్ నుంచి కేంద్రప్రభుత్వం ఈశాఖను తీసుకుంటారు. ఏటా ఏటా దీనిక్రింద రూ 31 లక్షలు తప్ప హెచ్చుకాదు.

కరవూఫ్ గారు:-ఇంతవరకు వారు చేసింది ఏమిటి?

స:-ఏది చేశారో అదే చేశారు.

ప్ర:-కొత్త కార్యక్రమం ఉన్నదా?

స:-లేదు.

అన్వార్:-హైవేస్ శాఖ, 'రహదారీ స్థావరానికి సంబంధించిందా?

స:-ఆప్రశ్నలో గూఢార్థం గౌరవ సభ్యునికే తెలియాలి.

ఆహార సమస్యగూర్చి చర్చ

మదరాసు ఆగస్టు 22: మదరాసు అసెంబ్లీ యీదినం ఉదయం 11 గంటలకు స్పీకరు శ్రీ జే. శివషణ్ముగంగారి అధ్యక్షతను సమావేశమైనప్పుడు ప్రశ్నోత్తరాలకు తరువాత ప్రధాని టి. ప్రకాశంగారు చిల్లర పద్దులక్రింద రూ 156786300 గ్రాంటు కోరారు. ఈ డిమాండు క్రిందనే ఆహారసమస్య చర్చిస్తు పలువురు సభ్యులు ఇండియా ప్రభుత్వవైఖరిని విమర్శించిరి.

ప్రతిపక్షనాయకుడు మహమ్మద్ ఇస్మేలుగారు కోతను ప్రతిపాదిస్తూ యిల్లా అన్నారు. ఆహారకొరతను తీర్చుటకు మదరాసు ప్రభుత్వం ధాన్య సేకరణ నిమిత్తం తనచర్యలు తీసుకొన్నప్పటికీ ఆహార పరిస్థితి యింకా హీనంగానే ఉన్నదని తెలుసుకొనుటకు విచారంగానున్నది. మదరాసు యెడల కేంద్ర ప్రభుత్వవైఖరి ఖండించతప్పదు. మదరాసుకు రావలసిన ధాన్యాలన్నీ మరులను కేంద్రప్రభుత్వం బెంగాలుకు పంపివేయడం భాగ్యంకాదు. ఈ సమయమున కేంద్ర ప్రభుత్వపు వైఖరి సమంజసముగాలేదు. మదరాసు ప్రభుత్వం హారుతమ ప్రతినిధులను అపుడపుడు కేంద్రప్రభుత్వంవారి వద్దకు ఆహారసప్లయిలు బడయుటకు పంపేబదులు ఒక ఏజెంటును శాశ్వతంగా ఢిల్లీలో ఉండనిచ్చి మదరాసు ప్రభుత్వపు అవసరాలను వెంటనే తెలిపి చర్యతీసుకొనడం మంచిదని నా అభిప్రాయం.

నగరములోను పొరుగూర్లలోను బడి పిల్లలకు, గర్భిణులకు ఉచితంగా పాలు సప్లయి చేయుటకు వెచ్చించే డబ్బు యొక్క గ్రాంటువిషయమై ఆయన ప్రస్తావిస్తూ యీ విధంగా చెప్పాడు. నగరంలో వారికిమాత్రం నుంచి ఆ పుపాలు సప్లయి చేయడమైనున్నది. పొరుగూర్లలో పాలపిండికుండి పాలను తయారు చేసి సప్లయిచేయుచున్నారు. ఇది కొందరికి సహించదు. అదియునుగాక పాలపిండివల తయారైన పాలు ఆరోగ్యకరమైనదికాదు. ధాన్య సేకరణ కార్యములో మస్లీలీగువారు ప్రభుత్వంతో సహకారమొసగ సంసిద్ధత తెలిపినేయున్నారు. అయితే యీగ్రామ కమిటీలలో ముస్లీములకు తగు ప్రాతినిధ్యం యివ్వబడలేదని అనేక ఫిర్యాదులు అందియున్నవి. ఈ లోపమును సరిదిద్దవలెనని నేను ప్రధానిని కోరుతున్నాను. చిల్లర పద్దుల పరిపాలనా శాఖలలో ముస్లీములకు తగిన ప్రాతినిధ్యంకూడా యివ్వాలని వేడుచున్నాను.

బర్మా మలయాల నుండి భారతదేశానికి రావలసియున్న భారతీయులకు స్టీమరు దొరకకుండా అవస్థలు పడుచున్నారు. వారికి తగుమైన ప్రయాణ సౌకర్యాలు కల్పించుటకు మదరాసు ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో ఏర్పాటుచేయాలి. అది గాక బర్మా మలయాలలోమదరాసు జనాభాయే ఎక్కువగా నున్నారు. భారత ప్రభుత్వం తరపున ఆ స్థలాల్లో ఉండే ఏజెంట్లు మదరాసువారుగా లేరు. ఆ పదవులందు మదరాసువారిని నియమింప కోరాలనికూడా నేను విన్నవిస్తున్నాను.

ఫెరెలీగారు

ఫెరెలీగారు (కాలికటు) ఆహార సమస్య విషయమై యీల్లా చెప్పారు:

ఆహారస్థితి విషయమై ప్రధాని మొన్న చేసిన ప్రకటనలో జనవరినాకు మన రాష్ట్రంలో 500000 టన్నుల ఆహార ధాన్యాలు లోటుగా నుండునని తెలిపియున్నారు. మేవరకు ఉండిన లోటు 326000 టన్నులు. ఇండియాగవర్నమెంటు ద్వారా 51000 టన్నులు దిగుమతి అయినది ఇంకా 44000 టన్నులు రావలసియున్నది. మన రాష్ట్రమును రెండుమారులు 2 ఔన్సుల ప్రకారం రేషను తగ్గించుటవల్ల 572000 టన్నుల ధాన్య ఆదా అయియుండగా లోటు ఎక్కడనుండి వచ్చిన? మలబారు ప్రజలకు 8 ఔన్సుల బియ్యం ఏమాత్రం చాలదనే విషయం నేనెక్కడా చాలా రోజుల్లుండి పరిస్థితి ఎరిగినదాని వల్ల నాకు తెలుసు. గోదుమలు వారు ఉపయోగించాలంటే అందుకు కావలసిన నెయ్యి మాసెబిదిలకు ఎక్కువ అండి ఇల్పతిదార్లకు యిపుడు యిచ్చే 16 ఔన్సులు తగ్గించి యితరులకు యివ్వరచ్చును. మన రాజధానిలోని సప్లయిలను సమకూర్చుటానికి తగిన కృషిచేసి పరిస్థితిని ఎదుర్కోడం మంచిదికాని కేంద్రప్రభుత్వం మనలను నిర్లక్ష్యం చేసినదని అనడంవల్ల ప్రయోజనం కన్పించదు.

గత కాంగ్రెసు ప్రభుత్వంవారు మైసూరు పోర్టునిధి ప్రశ్నకించి యుంచిరి. కాలికటు పోర్టు అభివృద్ధిచేయాలని ఫరాలిగారు కోరిరి.

పి. వెంకటేశ్వర్లుగారు, ప్రభుత్వం వారు చీకటిబజారును తొలగించుటకు కఠినశిక్షవిధించాలనిరి. దేశీయభాషా పత్రికలకు కాగితకోటా ఎక్కువ యివ్వాలి. అవసరమయితే ఇంగ్లీషుపత్రికల కోటా తగ్గించాలి జిల్లా ఆహారసంఘాలకు ధాన్య సేకరణ బాధ్యతగూడ యిస్తేనే చీకటి బజారు దోషాలు పోగలవనిరి. గ్రామ పునరుద్ధరణ స్కీములు ఖడ్గస్కీములు లాభిసాటిగ నుంటాయికాని, వాటికి 4 కోట్లు దండుగ చేయనవసరం లేదనిరి. హరిజన కార్మికులస్థితి యిసారకే బాగు చేసియుండినచో యిపుడిన్ని చిక్కులు వచ్చేవి కావనిరి.

అహమ్మదుహుసేనుగారు, కేంద్ర ప్రభుత్వంవారు వాగ్దానాలే గాని వస్తువాతాలు చేయలేదనిరి. 8 అవుంసుల బియ్యం రేషను చాలదని, అందువలన కరువుజాడ్యాలు వస్తాయని ప్రధానమంత్రిగారే చెప్పియుండిరి. ముందు యిచ్చినట్లు అవుంసుల్లో కొలిచి బియ్యం యివ్వరాదు. గ్రామపట్టణ సంఘాలు ప్రభుత్వానికి ఎక్కువ చిక్కులు కలిగించును. ఈ సంఘాలకన్న పంటలను ఎక్కువ ఉత్పత్తి చేయాలి. డిక్టేటరులాగ యీ అవసర సమయంలో పనిచేయాలే కాని, సంఘాలపెట్టి ఆలోచిస్తు కూచోరాదు.

మజీదుగారు కరువు అపుడే ప్రారంభమయిందనిరి. గోదుమలు యిక్కడున్నవి ఉత్తరహిందూస్తానమునకు ఎగుమతిచేసి, యిక్కడున్న ఉత్తరాదివారికి బియ్యం రేషను యివ్వనేకూడదనియు చెప్పిరి. బర్మా కాందిశీకులకు ఎగుమతి లైసెన్సులు యివ్వాలనిరి. ముస్లిము దినపత్రికకు కాగితం కోటా ఎక్కువ యివ్వలనిరి. గ్రామసంఘాలు తాలూకా సంఘాలు ధాన్య సేకరణ వాయిదా వేస్తున్నాయనిరి. చంద్రపుత్రునివాటి గ్రామసంఘాలతో స్వతంత్ర సంఘాలుకావు యిని

పోకరుసాహెబుగారు బియ్యం సేకరణ పక్షంలో మస్యోస్తులు చికాకు కలిగించాలనిరి గ్రామ తాలూకా సంఘాలు రద్దుచేయాలనిరి.

ఎ. బి. షెట్టిగారు సమతీపు రేవులు వృద్ధిచేయాలనిరి. వ్యవసాయ ఘనాయగుల పంటల ధరలు నిర్ణయించాని, పెరకుండా చూడాలని సూచించిరి.

మహింపాన్నాడుగారు ఏ. కనారాజిల్లాలలో ముస్లీములు లేకుండా గ్రామ ఆహార సంఘాలు స్థాపించేనని ఆక్షేపించిరి. మహానందుగారు అరవంలో ఉపన్యసించి పిమ్మట భీరం అహమద్దీన్గారు పతిత స్త్రీ ఉద్ధరణ కార్యానికి పిలెన్సు సంఘానికి సహాయం చేయుటన్న ప్రభుత్వంవారే స్వయంగా చేయించుట మంచిది

ఎ. వైద్యనాధయ్యగారు ధాన్యాల ధరల కంట్రోలు చేసినపుడు వ్యవసాయదారులు కొనవలసిన వస్తువులకు ఐదురెట్లు అధికం ధరయిస్తున్నారన్న విషయం గమనించాలనిరి. ఇతర వస్తువుల ధరలు కంట్రోలు చేసినపుడే ధాన్యాగుల ధరలు కంట్రోలు చేయుమనిరి. వస్తుసామగ్రి లైసెన్సు యిచ్చేపద్ధతి చాల అసంతృప్తి నందనిరి. శివగలు 1½ పడి రూపాయికి యిస్తానన్న వర్తకునికి లైసెన్సు యివ్వకుండా ½ పడి అమ్మేవారు 24 మందికి లైసెన్సు యిచ్చిరి. రెవిన్యూశాఖ ఉద్యోగుల భార్యాల భావమరుదుల ఆస్తులు విపరీతంగా పెరిగినవనిరి. సభ ఫలహారాలకు ముగిసెను.

మధ్యాహ్నపు చర్చ

ఎ. వైద్యనాధ అయ్యరుగారు ఫలహారానంతరం ఉపన్యాసాన్ని కొనసాగిస్తూ దొంగమార్కెటు చేసిన భాగ్యవంతుల, పెద్దవర్తకులపైన ఏమీ చర్యతీసుకోకుండా అల్లా ఉంచేశారనీ, కోర్టులకు తీసుకురావలసిన కేసుల లెక్కపైల్ శాఖవారే పరిష్కరిస్తున్నారన్నారు. గ్రామసంఘాల పనులలో ఉన్న ఇబ్బందులు తెలుపుతూ సహకార బ్యాంకులపెట్టితే 104 కోట్లు ప్రభుత్వం అడ్వాన్సు చెయ్యాలని ఉంటుందన్నారు.

సర్ ఎం. ఏ. ముత్తయ్యశెట్టిగారు భారతదేశమంతటా సమగ్ర ధాన్యసేకరణ విధానం భారత ప్రభుత్వం అమలు చేసేట్లు చూడాలనీ, బర్మాలో శాశ్వత క్రయ సంఘం ఒకటి ఉంచాలనీ, బర్మా, సయాం మున్నగు ప్రదేశాలకు మంత్రులను రాయబారులుగా పంపాలనీ, మద్రాసుకు వచ్చే బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు త్రిప్పిన దుకుగట్టిగా అనుమతి తెలపాలనీ అన్నారు.

ఎ. వి. హైదరాసుగారు రేషనింగు లోపాలు చెబుతూ ఉప్పుడు బియ్యం నాళ్ళకు పచ్చిబియ్యం, పచ్చిబియ్యం నాళ్లకు ఉప్పుడుబియ్యం ఇవ్వటం, ఆడవాళ్లకు లావుటూ, మగవాళ్లకు చీరలు ఇచ్చినట్లు ఉన్నదనీ, యీ లోటు సవరించాలనీ, కులబాగకు తగినంతబియ్యం పంపించాలనీ అన్నారు.

ఒకడు ఈ సమయంలో బయటివాడు సభ్యస్థానాల్లో కూర్చొనగా స్పీకరు జయటికి పంపించేశారు.

శ్రీ పరమానందరాయరు, గోధుమ, బియ్యం కొన్ని ప్రదేశాల్లో క్రూర్య గిడ్డంగులలోనే నుసిఅయిపోతోందన్నారు.

ఆహార ప్రచార విమర్శ

ఎం. ఎ. సలాంగారు ముందు ఇతరులను సహకరుంఅడిగేముందు స్వధర్మాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వర్తించిందా అని అంతర్విమర్శన చేసుకోవాలన్నారు. ప్రధాని అంతగా చెప్పిన గ్రామసంఘాలు ఇంతవరకూ ఒక్కటీ పని చెయ్యటం ప్రారంభించలేదు. పైగా పార్లమెంటరీ కార్యదర్శులు వెళ్లి అందులో తోక్యం చేసుకుంటున్నారు. ఇండియన్ అడ్వైజయిరు ఒకడు ఇతరరాష్ట్రాల పతాకాలూ ఈ రాష్ట్రంలో ఎగరనియ్యరాదు అని రాష్ట్రితరులకు లైసెన్సు నిరాకరించగా కాంగ్రెసు ప్రభుత్వంవారు బిల్లాకు లైసెన్సు ఇవ్వటం గర్హ్యం. ప్రభుత్వం అనవసరంగా పత్రికలకు ఆహార ప్రచురణలకు డబ్బు వృథా చేస్తున్నారు. జొన్న, గోధుమ అన్నం వండుకోవటానికి జిల్లాకు ఒక ఆకుమనిషిని, ఒక ఉపన్యాసకుని, వెయ్యటంకన్న హాస్యాస్పదం లేదు. ఒక అమెరికను స్త్రీనిగూడా భారతీయులకు అన్నం ఎల్లా వండిపెట్టాలో నూపెట్టమనటంకన్న నవ్వువచ్చే విషయం ఉండదు. రెవెన్యూబోర్డువారు ఇందుకు 6 లక్షల స్కీమును పంపారన్నారు. దాన్ని అమలుచెయ్యాలి. పాలపిండి కింద 2½ కోట్లు, బంగాళాదుంపల సాగు చెయ్యడానికి 51 లక్షలూ వెచ్చింపడం కన్న అవివేకం ఉండదన్నారు. ఆహారశాఖ కొంతజరిగే దుబారా తగ్గించాలన్నారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు పార్లమెంటరీ సెక్రటరీలు ప్రధాని పంపు కాలేదుకున్నారనీ, ఆవిధంగా జోక్యాపుచ్చుకొన్నారనీ, ఇకముందుగూడా పుచ్చుకుంటారనీ, అందులో వింత, కొత్తలేదనీ అన్నారు.

మిలిటరీ సప్లయి ఆపండి

జనాబ్ రజాఖాన్ గారు మిలిటరీకి ఏమైన సప్లయి జరుగుతూంటే ఆపెయ్యమన్నాడు. మనం స్వమిషిళ్లారు చిరగడగుంపల సాగుచెయ్యాలం మాన్పించాలన్నాడు మొహిద్దీన్ కుట్టి, పి. నటేశన్, వేదత్నంపిళ్లై బి అన తాచారిగారలున్న రేవుల అభివృద్ధిగూర్చి కేంద్రప్రభుత్వపక్షవాతాన్ని ఖండిస్తూ మాట్లాడారు.

చిన్న రేవులు

గౌ. ఎం. భక్తవత్సలంగారు చిన్న రేవుల ప్రాధాన్యాన్ని ప్రభుత్వంవారు పూర్తిగా గుర్తించారనీ భీమునిపట్నం, కళింగపట్నం, కాకినాడ, మచిలీపట్నం, నాగపట్నం, తూత్తుకుడి మున్నగు రేవుల పాడుచెయ్యటానికి ఆలోచిస్తున్నారనీ చెప్పారు.

గౌ॥ రాఘుమీనన్ జనాబు ఆదనపు ఆహారమంత్రి గౌ॥ రాఘవమీనన్ గారు చర్చకు సమాధానంగా ఇల్లా చెప్పారు. రాష్ట్రపు ఆహారస్థితి యథాప్రకారంగానే విషాదకరంగాఉంది. గత ప్రభుత్వం ప్రాజెక్టు, పంటలగూర్చి శ్రద్ధనహించి స్వయంపోషకత్వానికి కృషిచేయుంటే ఈ ఆధ్వాన్న స్థితి నేడు వచ్చేదికాదు. ఇదివరకు మనకు హెచ్చుగా బర్మాలనుంచి వచ్చేవి బియ్యం యుద్ధంవచ్చాక ఆదిరుమతులు పడిపోయినయి. సబ్సిడీలవల్ల ప్రాజెక్టులవల్ల, నూతుల వల్ల సస్యాభివృద్ధి క్రమంవల్ల వచ్చేవిడాదిలోపున మనం చేసుకోకపోయినట్లయితే ఇతర ప్రాంతాలనుంచి కేంద్రప్రభుత్వంవారు మనకు ఇచ్చేదరూ ధర్మబిచ్చంపైనే ఆధారపడక తప్పదు.

'ఈ దుస్థితి మనకో'

సస్యాభివృద్ధి కార్యక్రమం క్రిందా వానిక్రిందా 800,000 టన్నుల ఆహారాన్ని సంపాయించాం. మనరాష్ట్రంలో లాత్రిగా బియ్యం తినటానికే అలవాటుపడ్డాం. 16 నుంచి 8 ఔన్సులకు తగ్గించుకొని అవస్థపడుతున్నామని ఢిల్లీ సమావేశంలో నానావిధాలా నేను వచ్చెప్పుకొనాను. జనవరివరకు 286,000 టన్నుల బియ్యం మాకు కావలసి ఉంటాయన్నాం. ఇతర రాష్ట్రాన్నీ 12 ఔన్సులు తీసుకుంటూనే ఉన్నాయి. వాళ్లు త్రిగా బియ్యమే తినాలనే పట్టింపు కలవారు కారు. యితరాష్ట్రాలవారు మనుకు పదివేల టన్నుల బియ్యం ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నారు. కేంద్రప్రభుత్వంవారు అనుమతించాలి.

మోసకారులు లెవరు?

ఆగస్టులో మనకు గానలసిన కోటా రావడంలేదు. 49,000 టన్నులబియ్యంలో 17,000 టన్నులే వచ్చింది. ఈ రాష్ట్రాని కనుకున్న 19,000 టన్నుల ఓడ బీహారు బెంగాలు, సింగపూరులకు మళ్లించారు. ఇందువల్ల మనస్థితి అసంతృప్తికరమైంది. మాతో ఇస్తామని చెప్పి మేము వచ్చాక ఇల్లా ఓడలు మళ్లించటం అన్యాయం. ఈ మోసానికి ఎవరుకారణమో తెలియదు. మనకు ఇస్తామన్న సరుకుకూడా మనకు చేరేదాకా నమ్మకం కనిపించకుండా ఉంది.

శాసనసభ్యులకు విజ్ఞప్తి

నేను ఈ సందర్భంలో శాసనసభ్యులకు ఒకవిజ్ఞప్తి చేసుకుంటున్నాను. మామూలువారికందరికీ 16 ఔన్సులనుంచి 8 ఔన్సులకు బియ్యం రేషను తగ్గించాము. అప్పటికాలంకు మనకు ఇకా 16 కు ఒక్కఔన్సూ తగ్గిచలేదు. గనుక ఈ భారాన్ని మనకుబడి, గౌరవంగల యావత్ప్రజలు, రైతులు 16 నుంచి 14 కు గాని 12 కు గాని తమ రేషను తగ్గించేందుకు సహకారమివ్వాలి, అందులేక వాళ్లు ఔన్సుల రేషను ప్రభుత్వంవారికి అప్పగించేట్లు చెయ్యాలి కావలసినదాకన్న దాచుకోవటం పంటదార్లకు పరిపాటి అయింది. ప్రజలలోగూడా ఈ విధంగా సహకారం చెయ్యాలని కోరుకున్నాము.

కంట్రోళ్లు

ఇప్పుడు పచ్చిబియ్యంవారికి ఉప్పుడు బియ్యం, తారుమారుగా ఇస్తున్నారంటే రకరకాలా ఇబ్బందేనని మన చేసుకుంటున్నాను. తప్పుకోలేం. ఆహారపదార్థాలన్నిటికీ కంట్రోళ్లు పెట్టడం ఆలోచిస్తున్నాము. అయితే కంట్రోలు అనేసరికి గోలచేసే జనం ఉన్నారు. కొబ్బరి, కొబ్బరినూనెకు కంట్రోలు అనేసరికి ధరల తాటిప్రమాణం హెచ్చినయి. ఈ విషయమై తగు చర్య తీసుకునేముందు ప్రభుత్వం బాగా ఆలోచిస్తారు.

ఈ సమయంలో ఆర్. వి. స్వామినాథన్ గారు సభ్యులు కూట్టాడి సందర్భంలో స్పీకరు అడిగినలు కన్పిస్తున్నాగనీ, ఎన్నిసారు లేచినా మాట్లాడనివ్వడంలేదనీ ఆరోపించారు. స్పీకరు తాము అడియాసం కల్పించలేదనీ, వ్యవధివుంటే మాట్లాడనిస్తే బాగుండనీ అన్నారు.

ప్రధాని సమాధానము

ప్రధాని ప్రకాశంగారు 15 కోట్ల పైచిలుకు డిమాండులో విస్తృత హంశాలను వివరించారు. గ్రామోద్ధరణ, హరిజనోద్ధరణకు మూడుకోట్లు యుద్ధానంతర కార్యక్రమంక్రింద వేసుకుదువల కేంద్రప్రభుత్వం నుంచి రాబట్టుకోవచ్చు 300,000 టన్నుల బియ్యం 36,000 టన్నుల ధాన్యసేకరణ జరిపినా 268,000 టన్నుల లోటుఉన్నది. ఇది అట్టిబరువడకునూ, పంటనష్టపోకా ఇబ్బంది ఉంటుంది. నేను వెనకనే చెప్పాను. జూలై, ఆగస్టు మాసాల కోటా అల్లా ఉండగా డిసెంబరువరకా 566,000 టన్నులు అవసరమని తేలింది ఇందులో తేభాగం లేదు అనుకున్నకోటా రాకపోవటం ఈ ఇబ్బందికి కారణమైంది.

పంటదార్లకు విజ్ఞప్తి

నానహుంగుడు గౌ॥ రాఘుమీనన్ గారు పంటదార్లు రెండుఔన్సుల స్వచ్ఛందంగా తగ్గించుకొని తేనాలికి ఇవ్వడానికి సిద్ధపడినట్లు ప్రకటించారు. ఆ 6 ఔన్సులే చాలదనేవారు. అన్నారు. బోనస్ పుచ్చుకొని మే 1 నుంచి 300,000 టన్నుల బియ్యం, 36000 టన్నుల జొన్నలు పైరులు ప్రభుత్వానికి ఇస్తారు. అదేవిధంగా పంటదార్లు రెండు ఔన్సు తగ్గించుకొని తమకున్న ఆధ్యాన్నాలకు ఇవ్వడానికి ప్ర

కావలెను

మోనిస్వాపెట్టెలు అమ్ముటకు ఇంకను కొద్దిమంది ప్రతినిధులు నియమింపబడుదురు. వివరములకు వెంటనే వ్రాయుడు. Standard Match Industries Ltd, Mysore.

అండరు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

మెరపవిత్తుల అమ్మకము

దిగువ రైల్వే గ్రేయిన్ షాపులలో వున్న షుమారు 1642 పీపాల మోపత్తులను కొనుటకు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లను సీలుచేసి, కవరుమీద 'GS/AS/610' అని వాని పంపవలెను.

న్యూ జనరల్ ఆఫీసులు
రాయపురము
సాల్టకోటార్సు
జేకే బ్రిడ్జి
తండియార్పేట
పెరంబూరు I
పెరంబూరు II
పెరంబూరు C
విలివాకం
పట్టాభిరాం మిలిటరీ సైడింగు I
పట్టాభిరాం మిలిటరీ సైడింగు II
తిరువళ్లూరు

టెండర్లు నిర్ణీత ఫారములలో పంపవలెను. మద్రాసు, పార్కు టౌన్ రైల్వే పే-మాస్టర్ అండ్ క్యాషియర్ వద్ద కాపీకి రు 1/-చొప్పున చెల్లించి టెండరు ఫారములు తీసికొనవచ్చును. టెండరుఫారము ఖరీదుకు పంపే మణిఆర్డర్లు, పోస్టల్ ఆర్డర్లుయావత్తు రైల్వే పేమాస్టర్ అండ్ కాషియర్ అడ్రసుకే పంపవలెను.

టెండరు ఫారమునకుగాను చెల్లించిన ఖరీదుకు, పే-మాస్టర్ అండ్ క్యాషియర్ వల్ల యివ్వబడే ఆఫీషియల్ రశీదును చూపించి, దినువసంతకముదారుని ఆఫీసులో టెండరుఫారము, సరుకు కొనుగోలు సంబంధించిన షరతులు నిబంధనలు అమ్మబడు అయిటముల వివరములు పొందవచ్చును. టెండరు ఫారము ఒకరిది మరియొకరికి మార్చుకొనగూడదు. టెండరు ఫారము ఖరీదు వాపసు చేయబడదు.

టెండర్లను తీసుకొను ఆఖరు తేదీ 10-9-46 సాయంత్రము 8 గంటలు.

Madras 20-8-46 | Dy. GENERAL MANAGER, (Grain Shops.)

కుష్ఠు, బొల్లి

వగైరా పేళ్లుగల్గిన, చెడ, పనాయి వ్యాధులకు, గ్యారంటీ చికిత్స: క్యాలలాగు ఉచితము. 4. వి పెద్ద, ప్రొప్రయిటరు, 3. పెద్ద అండ్ కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

మదరాసు ధరలు

మదరాసు, ఆగస్టు 23:

వేరుసెనగ: (531 పౌ॥ 1-8 ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం మెపిలి (సీల్స్‌టాక్సుతో సహా) పర్వు మదరాసువెల 96-0-0.

ఇంగ్లీషు కాండి (500 పౌను గలది) 1-8 చెక్కరకంస్టాకులేదు. ఎక్సు పెల్లర్ (సీల్స్‌టాక్సుతో సహా) మదరాసు, "ఆఫీసు" 225-0-0 "బజారు" 225-0-0 టెంకాయనూనె 88 పౌను గలడబ్బా 84-6-9 ఆముదము మిల్ డిలివరీ ఎక్సు పెల్లరు పర్ ఇంగ్లీషుకాండి 500 పౌనులుగలది 270-0-0 చక్కెర: ఈయ్యూరు "ప్యారీ" 58-0-3, మోతిమారు 58-2-6.

బంగారు- నండి: నేటి మధ్యాన్న 1 గంటకు షరను 1 కి ఎడ్వర్డు బొమ్మ వెల 66.0.0 పెట్లాబంగారు తులం 96 0 0 మూసబంగారు 94 12 0 సీమ నండి తులము 100 కి (రెడి) 167-0 0 తులం నండి 1 కి 1-12-0

నూలుధరలు

మధురమిల్సు.—20 నెం. బూడిదరంగు (10 పౌ) రూ. 12-1-0 40 నెం. బూడిదరంగు (10 పౌ) 17-14-0, 60 నెం బూడిదరంగు (5 పౌ) మొదటిరకం 18-4-0 డిటో 2 రకం 16-9-6, 80 నెం, బూడిదరంగు (5 పౌ) 24-4-0. కోయంబత్తూరుమిల్సు.— 40 నెం. కామధేను (10 పౌ) 17-14-0.40 నెం. ఇతరరకాలు (10 పౌ) 17-4-0. 60 నెం. కొలాటి మొదటిరకం (5 పౌ) 18-4-0. 60 నెం. అలగప్ప కొచ్చిన్ (5 పౌ) 18-4-0. 60 నెం. (5పౌ) పయోనీరు 2వ రకం 16-9-6 80 నెం. ఇతరరకాలు (5 పౌ) 24-4-0. రైల్వేకేట్లు యితర ఖర్చులు ప్రత్యేకం

సీసాబిరడాలు

ప్రస్తుత ధరలు

నెంబర్లు	గ్రోసు ఖరీదు
000.00.0.1,2,3	అ. 12/-
4, 5, 6	రు. 1-0
7, 8, 9	రు. 1/12
6, 7 (పొట్టి)	రు. 1-0
8, 9 (పొడ్డు)	రు. 1-4
14.15.16.17.18.19.20 (పెద్దవి బిరడాలు)	మూరి రు. 5-4

కనీసము రు 10/-లకు ఆర్డరు యివ్వవలెను. రెవరి ఉచితము. స్టాకిస్టు ఏజంట్లకు ప్రత్యేక రేట్లు. కాబట్టి యింగ్లీషులో వ్రాయవలెను.
COCHIN TRADING CO., Post Box 7803, CALCUTTA.

జీవితమాధుర్యాన్ని అనుభవించండి!

యువకుడా! ఉత్సాహిని కమ్ము. విచారించెదవేల? జీవిత మాధుర్యాన్ని అనుభవించుటకు సుప్రసిద్ధ సెక్సాలజిస్టు డా॥ వారును సంప్రదించుము. రహస్యవ్యాధులు మూలవ్యాధి, వీటితో యిక బాధపడవద్దు. డాక్టరు వారు, సెక్సాలజిస్టు, వారూ హాస్పిటలు, 24, బ్రాడ్వే, మదరాసు. జవాబుకొరకు తపాలబిళ్ళలు పంపవలయును. సంప్రదించు కాలము. 8 మొదలు 12 వరకు, సాయంత్రము 4 మొదలు 8 వరకు. ఆదివారము 8 మొదలు 12 వరకు. సాయంత్రము మూసివేయబడును.
ఉత్తరప్రత్యుత్తరాలు రహస్యముగా నుంచబడును.

ఇండియా ప్రభుత్వం వారి

3½ పర్సెంటు

నాన్ టర్మినబుల్ లోనుల మార్పు

1946 సం॥రం ఆగస్టు 15-వ తేదీ నుంచి
1946 సం॥రం సెప్టెంబరు 16-వ తేదీ వరకు

(రెండు కోణాలతో సహా)

(1) 3½ పర్సెంటు. 1842-43 తాలూకు లోను
(2) 3½ పర్సెంటు. 1854-55 తాలూకు లోను
(3) 3½ పర్సెంటు. 1865 తాలూకు లోను
(4) 3½ పర్సెంటు. 1879 తాలూకు లోను
(5) 3½ పర్సెంటు. 1900-1 తాలూకు లోను

కలవారు

(1946 సం॥రం మే నెల 24-వ తేదీ నాటి నెం. డి/4766-బి/46 గవర్నమెంటువారి ప్రకటన ప్రకారం విడుదల నిమిత్తం ప్రకటించబడినది.)

సామాన్యమూల్యం గల తమ లోను పత్రాలను ఈ క్రింద ఉదహరించిన రీతులలో తమకు ఇష్టమైన రీతిగా మార్చుకొనవచ్చును:

(1) 3 పర్సెంటు. 1946 సం॥పు మార్పు లోను—
100 రూపాయలకు (నామకః) ఇష్యూ విలువ రు 100/-
లేక
(2) 1976 సం॥పు 2½ పర్సెంటు లోను
రు 100 లకు (నామకః) ఇష్యూ విలువ రు 99 లు.

1946 సం॥పు 3% కన్వర్షన్ లోను 1946 సం॥రం సెప్టెంబరు 16-వ తేదీ లోపల విడుదల చేయబడదు; పెట్టుబడిదారుకు నూటికి 3 రూ. ల వడ్డీ చొప్పున వలభై సంవత్సరాలకు హామీకలదు.

దరఖాస్తులు: బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మద్రాసులలోని రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా ఆఫీసులలోను, ఇతరచోట్ల ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలలోను, అన్ని గవర్నమెంటు ట్రెజరీలలోను తీసుకొనబడును.

పూర్తి వివరాలకు ఈ ఆఫీసులకు, బ్రాంచీలకు, లేక ట్రెజరీలకు వ్రాయుడు.

గవర్నమెంటు ఆఫ్ ఇండియా, న్యూ ఢిల్లీ ఫైనాన్సు డిపార్టుమెంటువారి ప్రకటన AC-78

మద్రాసు అసెంబ్లీ

(3-వ పేజీ తరువాయి)

పడితే ఎచగొంతినమునేది లేకుండా చెయ్యగలము (వినండి. వినండి. హర్షం.)

పాలపిండి

ఆహారపదార్థం వస్తుందనీ, భావి పౌరులైన బాలురకు పోషణక్రింద రూ 2 కోట్ల 80 లక్షల విలువగల పాలపిండికి మా పూర్వ ప్రభుత్వంవారు ఆర్డరుఇచ్చారు. 10,000 టన్నుల పాలపొడి, 6,000 టన్నుల పాలపిండి, 4,000 టన్నుల పాలపిండికి అగ్రిమెంటు జరిగింది. ఈ విషయం ఖర్చు అనవసరమని కేంద్రప్రభుత్వంతో వద్దని ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపగా ముందే అగ్రిమెంటు జరిగినందువల్ల 60,025 పాలపిండి, 5,550 టన్నుపొడి పుచ్చుకొని తీరాలన్నారు. ఇందులో రూ 122 లక్షలే మనం పెట్టవలసిన ఖర్చుఅవుతుంది. మిగతాది సంస్థానాలకు వెడుతుంది. ఈ ఖర్చులోగూడా సగం 2/3 పాళ్లు కేంద్రప్రభుత్వం భరించాలని కోరాము. జవాబుకు ఎదురుచూస్తున్నాము. వచ్చే పాలపిండి ఉచితంగా హెడ్మాస్టర్లు పిల్లలకు సరిగ్గా పంచేట్టు చూస్తారు. ఇద్దరు అమెరికన్ ఆఫీసర్లు గూడా ప్రదర్శనానికి తోడ్పడతారు. బంగాళాఖాతంపై పరుగులు అమెరికానుంచి 50 లక్షల పౌనులు తెప్పించడానికి ఆర్డరు ఇచ్చారు. దానికి మేము చేసేది లేదు.

చిన్నకేసుల నిధి సక్రమంగా వినియోగిస్తాము. కేంద్ర ప్రభుత్వం మనది రావటంతో కోస్తా వ్యాపారంలోనూ, నౌకా నిర్మాణంలో గూడా శ్రద్ధవహించగలము. ప్రచారమనేది ఉంటేనే గాని ఏదీ జరగదు. నేను పెకారా వెళ్లినపుడు కార్మికులకు అధికారులు గోధుమ నేను ఎట్లా వాడుతున్నదీ చెప్పాను. ఇందులో అక్యక్తం ఏమిలేదు.

"మనకు అని నిర్ణయించిన వాటిని ఇతర రాష్ట్రాలకు ఎట్లా మళ్లిస్తున్నారో నాకు తెలియకుండా ఉంది. వేవేలకు ఇది తెలుసునా అని నేనిప్పటికీ నమ్మలేకుండా ఉన్నాను. ఇల్లాంటి తప్పు ముందు జరుగదని భావిస్తున్నాను. ప్రతిపాదనలు కోత తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను."

హమీద్ ఖానుగారు:—ఆ సమాధానం చాలదన్నారు.

ప్రకాశంగారు:—ఈ చర్చను తంతి పూర్వకంగా వైస్రాయికి పంపుతాము. ఇల్లాంటి ఘటనలు జరుగరాదని చెప్పాము. ఇంకా జరిగితే వారు వ్యవహరించవలసింది ఇక మనుష్యులతో కాదనీ, శవాలతో నేనని వైస్రాయిని హెచ్చరిస్తున్నాను (దీర్ఘహర్షం).

అన్వార్ సాహెబ్:— కేంద్రప్రభుత్వం లక్ష్యం చెయ్యకపోతే ప్రత్యక్ష చర్య తీసుకుంటామని వాగ్దానం చేస్తారా?

ప్రధాని:— అల్లాంటి వాగ్దానమేమీ ఇవ్వను. ప్రతిదానికి ప్రత్యక్ష చర్య అని అంటే దానిఅంతంహూడా పోతుంది (నవ్వు.)

కోత తీర్మానం ఉపసంహరించుకున్నారు. డిమాండు మొత్తం ఆమోదించారు.

సభ్యుని వర్తనపై స్పీకరు ప్రకటన

ఆర్. వి. స్వామినాథన్ గారు అధ్యక్షస్థానముపై ఆపవాదులు వేశారనీ, వారు వాటిని ఉపసంహరించుకోకపోతే అసెంబ్లీ రూల్సు 68 క్రింద, చర్య తీసుకుంటామని స్పీకరు ప్రకటించారు. అప్పుడు స్వామినాథన్ గారు సభలో లేరు. సభ 24 తేదీ 11 గంటలకు వాయిదా పడింది.

గుంటూరు పట్టణ కమ్యూనిస్టుల సభ

(స్వకీయవిలేఖరి)

గుంటూరు, ఆగస్టు 16: "కార్మిక నాయకులైన కామ్రేడ్ కట్టయ్య, వాగయ్య, తదితర ముద్దాయిలను తక్షణమే విడుదల చేయవలెననియు, వారిపైన వేసిన శిక్ష రద్దు చేయవలెనని నిన్న గొప్పగా జరిగిన కమ్యూనిస్టు సభలో యేకగ్రీవముగా తీర్మానము ఆమోదింపబడెను." శ్రీయుత కొల్లా వెంకయ్యగారు అధ్యక్షత వహించారు.

పట్టణ కమ్యూనిస్టు కార్యదర్శి శ్రీ యం. హనుమంతరావు, ప్రజోపయోగకరమైన కార్యము లన్నిటికిని కమ్యూనిస్టు పార్టి శ్రీ ప్రకాశం పంతులుగారికి కావలసిన సహాయం చేస్తామని చెప్పుచు, ప్రకాశం మంత్రివర్గము మీద కుట్ర పన్నినవారు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు తదితరులని చెప్పారు. కాంగ్రెసు మంత్రి వర్గమువారు పాకీవాండ్ల సమ్మె విషయములో ఆచరించిన పద్ధతిని గూర్చి మిక్కిలి విమర్శించారు. తక్షణమే పాకీ వాండ్ల కోర్కెలను గుర్తెరుంగవలెనని చెప్పారు.

శ్రీ కొల్లా వెంకయ్యగారు మాట్లాడుచు ఈ పాకీవాండ్ల సమ్మెను భగ్నము చేయుటకు కాంగ్రెసు నాయకులు, విద్యార్థి కాంగ్రెసు, నేతాజి సమితి పూనియున్నారనియు, దానివల్ల వీరు పట్టణ ఆరోగ్యమును పేరుతో వీధు లూడ్చి ప్రభుత్వమునకు కావలసిన దోహద మిచ్చుచున్నారని చెప్పారు.

తర్వాత కా॥ కట్టయ్య, తదితర ముద్దాయిలను విడుదల చేయవలెననియు, పాకీవాండ్ల కోర్కెలను త్వరగా ప్రభుత్వము గమనించవలెనని కోరారు.

'ఆంధ్రకేసరి' జన్మదినోత్సవం

(శ్రీదేశభక్త వెంకటప్పయ్య పంతులుగారు)

శ్రీ దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులు, కాంగ్రెసు నాయకులు, ఆంధ్రకేసరి జన్మదినోత్సవమునుగూర్చి ఈ క్రింది ప్రకటన చేసారు.

గౌరవనీయ మంత్రి ప్రధాని శ్రీ టంగుటూరి ప్రకాశము పంతులుగారి డెబ్బదియైదవ జన్మదినోత్సవము ఆంధ్రదేశమున యెల్లడల జరుపుటకు యత్నములు చేయుచున్నట్లు విని సంతసించుచున్నాను. శ్రీ పంతులుగారు చాలకాలము ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘమునకు అధ్యక్షులుగా నుండి ఇప్పుడు నెన్నరాష్ట్ర ప్రభుత్వములో ప్రధానమంత్రి పదవి వహించినవారు. ఇది దేశ సౌభాగ్యము చేకూర్చుటకు గొప్ప సాధనమైనదని నమ్ముచున్నాను.

ఈ పదవి వారికి లభించుటకు కొండలవంటి అడ్డంకోట్లు ఎన్నికలిగినను వానినెల్ల ధైర్యముతో నెదుర్కొనుటయేగాక ఇప్పటికిని ఆ పదవీ నిర్వహణమునకు గావింపబడుచున్న అంతః రాయములన్నిటిని సమర్థతో దాటి ఆర్థికాభివృద్ధికరములను, ఆరోగ్యాభివృద్ధికరములను, విద్యాభివృద్ధికరములను, నగనూతన ప్రణాళికల నెన్నిటినో కాంగ్రెసు నిర్మాణ కార్యక్రమానుసారముగా సాగించుటకు మహా విశాల ప్రయత్నములు చేయుచున్నారు. ఇంతకుముందు మనదేశమున యెక్కడను యిట్లు దేశాభ్యుదయమును సర్వతోముఖముగా త్వరగతిని సమకూర్చుట మహోద్యమమును ప్రభుత్వమువారు ఒక్కసారిగా కోట్లాది ద్రవ్యమును వ్యయము చేయుటకు సమకట్టియుండలేదు.

ఇట్టి ప్రయత్నములు శ్రీ ప్రకాశం పంతులుగారి విశాల హృదయమును రాజ్యపాలనా సామర్థ్యమును ప్రకటించాయి. ఆదర్శ ప్రాయముగా నున్నవి. ఈ మహాత్కార్యములలో వారిలోనికీభవించి సహకారమునగావించు మంత్రివర్గమువారున్ను శ్లాఘాపాత్రులే.

మరియు ఈ మహత్తర అవకాశమును ప్రజలందరును గుర్తించి యీ మహోద్యమ ప్రణాళికలను జయప్రదము గావించుటకు సంపూర్ణ సానుభూతి సహకార మొసంగుట మిక్కిలి యవసరము.

ఇట్టి మహోత్కృష్టమైన యుపకారం దేశమునకు గావించి తాము ధన్యులబడయుటకు కారణము శ్రీ ప్రకాశం పంతులుగారు యింతవరకు తన ద్రవ్యమునంతయు దమ్మిడియైనను దాచుకొనక దేశమునకై కొల్లబెట్టి రాత్రింబవళ్లు నిద్రాహారములు త్యజించిచేసిన అపారమగు దేశసేవయు త్యాగములే యని యెల్లరును గుర్తింతురుగాక.

వారి జన్మదినోత్సవము యెల్లడల సాగింపజూచుట వారి జీవిత మహోద్యమమును, ప్రజలు గుర్తించినారనియే అర్థము. ఈ ఉత్సవముల ప్రయోజనము వారివలె త్యాగులును, సేవయు, చేయువారుగా పరిణమించుగాక యని కోరుచున్నాను.

శ్రీ పంతులుగారికి సంపూర్ణాయురారోగ్యములనొసంగి సర్వ కార్యములందును యుక్త మార్గములనుజూపి తోడు నీడయై కాపాడు చుండవలెనని పరమేశ్వరుని ప్రార్థించు చున్నాను.

ప్రధానికి జన్మదినాభినందనాలు

మద్రాస్, ఆగస్టు 23:

మదరాసు ప్రధాని శ్రీ టి. ప్రకాశం గారికి నేడు 75 వ జన్మదినోత్సవం అయినందువల్ల అనేకమంది స్వపక్ష ప్రతిపక్ష సభ్యులు వారికి ఆయురారోగ్య భాగ్యములకోరుకు అసెంబ్లీసభ సమావేశానంతరము అభినందనములు అందజేశారు. పెక్కుమంది కరస్పర్శచేశారు. ప్రధాని ప్రత్యభివందనం చేశారు. శ్రీ కామేశ్వరరావు మున్నగువారు పంతులుగారు హెచ్చు దేశసేవ చేయటానికి భగవంతుడు వారికి ఆయుర్దాయం సంపద యివ్వాలని కోరుతు జాబులు వ్రాశారు.

నేడు వారి నభినందించుటకు పలువురు మిత్రులు ఉదయం వారింటికి వచ్చిరి. బయటవూళ్లనుండి సందేశాలుగూడ అనేకం వచ్చినవి.

శాసనసభలో వారికి జన్మదినోత్సవమున అభినందనములను అందజేయుటకు ఏర్పాట్లుచేసితిమనియు అయితే పీయపక్ష నాయకులగు జేసుగారు, స్వతంత్రపక్ష నాయకులగు కుమారరాజా ముత్తయ్యచెట్టిగారు మున్నగువారు మాటలాడగలరనియు ప్రధానికి తెల్పిరి. కాని వారు అట్టి నేర్పాట్లు వలదని నమ్రతతో నిరాకరించిరి.

గవర్నరుగారి సందేశము

ప్రధానిగారి జన్మదినోత్సవ సందర్భమునవారిని అభినందిస్తూ గవర్నరుగారు ప్రధానిగారిని తమ తండ్రివలె పూజిస్తూ ఉంటామనినీ వారియొక్క ప్రజాదరణ చాలా అనుపమానమైనదనియు, పవలు రాత్రులనక దేశంకోసంవారి చేసినసేవ ప్రశంసనీయమనియు వారు త్యాగం అప్రతిమానమనియు వ్రాసిరి. గవర్నరు సతి ఉదకమండలమునుండి పంపిన తంతి సందేశములో "మీకిట్టి జన్మదినోత్సవములు పున రావృత్తిగ ప్రాప్తించుగాక" యని వ్రాసిరి.

నరసాపురంలో

నరసాపురం, ఆగస్టు 23: ఆంధ్రకేసరి ప్రకాశం పంతులుగారి జన్మదినోత్సవం ఇక్కడ ఈరోజు అత్యంత వైభవంగా జరిగింది. పట్టణ కాంగ్రెస్‌కమిటీవారు పెద్ద ఊరేగింపు బహిరంగ సమావేశము ఏర్పాటుచేశారు. టెయిలర్ హైస్కూళ్లలును, దానికాళలను నేడు మూసివేశారు.

రాబోవు కాంగ్రెసు మహాసభ

మీరట్‌లో జరుగవచ్చును

లక్నో, ఆగస్టు 21: నవంబరులో సంభవించే మౌలానా ఆజాద్ అధ్యక్షతన కాంగ్రెస్ మహాసభ సమావేశము మీరట్‌లో జరుగునని తెలియుచున్నది. ఈ సమావేశమున కవసరమగు యేర్పాట్లు చేయవలసిన దని కోరు లేఖను యు. పి. సి. సి. వారు అధికార రీత్యా మీరట్ నగర కాంగ్రెస్ కమిటీకి పంపిరని గూడా తెలియుచున్నది. ఇనప్పటికి సమావేశ స్థలమును నిర్ణయించు విషయము సెప్టెంబరు 8 తేదీన లక్నోలో జరుగు యు. పి. సి. సి. కార్యవర్గ సభలో యిష్టాగోష్ఠిగా చర్చింపబడును. కాంగ్రెస్ మహాసభాధ్యక్షుడును, యు. పి. సి. సి. ఉపాధ్యక్షుడుగూడ నగు పండిత జవహర్లాల్ నెహ్రూగారితో యు. పి. సి. సి, కార్యదర్శి ట్రంక్ టెలిఫోనులో మాట్లాడుచు, సభలో ముఖ్య కార్యక్రమము నిర్వర్తింప బడనందుటచే పండితుడు సభకు విచ్చేయు టవసరమని చెప్పెను. ముఖ్య రాజ్యాంగ పరివర్తనలు జరుగనుండుటచే పండితుడు వచ్చే విషయము రాని విషయము రూఢిగా చెప్పలేదని తెలియుచున్నది. అ. ప్రె.

నోటీసు

ఇందువల్ల యావన్మందికి తెలియజేయడం యేమనగా:— కడపజిల్లా కడప తాలూకా, రంపతాడు గ్రామం పొలములో డి॥ నెం 455 గు, మఱి కొన్ని నెంబర్లు, యిల్లున్ను కొల్వ సుబ్బమ్మపేర పట్టా వుండి, మరణం సుబ్బలక్ష్మమ్మ అనభవంలో యున్నవి. పై భూములున్ను ఇల్లున్ను పై సుబ్బలక్ష్మమ్మకు విక్రయించుటకు అధికారము లేదు. కాబట్టి విక్రయంగాని, ఆయకంగాని యితర లోపమైన అన్యాక్రాంతము జరిపినను అది యెంతమాత్రం చెల్లనేరవనే సంగతి యీ నోటీసువల్ల చెల్లడిపరచడమయినది.

(సం) సిద్ధవటం ఎల్లయ్య,
18-8-1946. కడప.

ప్రకటన

అదెన్న కంపెనీ అని ఫరం రిజిస్టరీ చేయించి వ్యాపారం షుమారు 3 సంవత్సరములనుంచి చేయుచున్నాము. అందులో పార్టనరు నాగ్కాడు మిల్లి చలమయ్యగారి కుమారుడు సత్యనారాయణ అయివున్నాడు. అతను నేను రెండుసెలలు సుమారు అయినిలుపుచేసినాము. కనుక వ్యాపారము Dissolve అయినది. గనుక పదరు నాగ్కాడు మిల్లి సత్యనారాయణకు సర్కులు కాని, నగదు సొమ్ములుగాని, యిచ్చే ఎడల అతనిదే జవాబుదారీగాని నాకు జవాబుదారీలేదు.

అప్పన అదెన్నగారి భార్య
అప్పన ధనలక్ష్మీకాంతం.
పాలకొల్లు.



Says Mr. SEED
.... BETTER SEEDS GROW BETTER VEGETABLES. In These days of Food-shortage it is folly to experiment with different unknown seeds. Consult Pocha's. With 60 years' vast experience in seeds they will tell you all about them. Pocha's seeds are best and Tested.

POCHA'S SEEDS SATISFY!

PESTONJEE P. POCHA & SONS LTD.
8 NAPIER ROAD, POONA



గాంధీ జోస్యులు

తదితరత్త గురించి 5 ప్రశ్నలకు బదులు రు. 1-0-0 వి. పి. ఖర్చు 0-5-0. జయవశీకరణ అద్భుత యంత్రం. రు. 3. [illegible] దేశ కాల ప్రాయుకాలం వృత్తి తెలపవలెను.
హనుమాన్ ఆశ్రమం, తిరుత్తణి. M. S. M.

A quick remedy for FILARIA

ARSENO-TYPHOID

బోదసంబంధమైన వ్యాధులకు ప్రసిద్ధ చికిత్స.
928 నుండి యిది అద్వితీయముగా గుణమిచ్చుచున్నది.

CALCUTTA CLINICAL RESEARCH ASSN. Ltd., 6, chowringhee Rd, Calcutta
Branch: SITABALDI, NAGPUR.



GOVERNMENT OF INDIA

DISPOSALS

(SECTION CPM OF 2nd CATALOGUE)

CAPITAL ASSETS, PLANT, MACHINERY, HEAVY CONSTRUCTIONAL MATERIALS

Following types of stores are aydilable for sale:

Hand Tools:- Eyed tools including agricultural implements, etc.

Machine Tools:- Lathes, drilling, shaping, binding, blotting, planing, milling machines, grinders, etc.

Engineering and Constructional machinery:- Air compressors, workshop, lifting and transport, gas welding and cutting machinery, etc.

Electrical machinery and plant:- motors, generators, generating plant, transformers, distribution and control apparatus, electrical engines, electric furnaces and ovens, batteries and cells, refrigerating, heating and lighting equipment, boilers, etc.

Engines:- Internal Combustion engines, steam turbines, gas engines, etc.

Road making machinery:- Excavating, earth shifting and surfacing machinery, road rollers, asphalt and surface treating machinery, tar sprayers, stone crushers, concrete mixers, etc.

Other machinery:- Agricultural, Dairy, pumping, waterworks, refuelling machinery, etc.

Full details giving description and condition of stores, quantity, location, etc. and the method of tendering are contained in Section CPM of the Second Catalogue which is available at Rs. 3/- from the addresses given below:

1. Publicity Officer, Directorate General of Disposals, Shahjahan Road, New Delhi.
2. Regional Commissioner, Strand House, Ballard Estate, Bombay.
3. Regional Commissioner, 6, Esplanade East, Calcutta.
4. Regional Commissioner, The Mall, Lahore.
5. Regional Commissioner, 15/159 Civil Lines, Cawnpore.
6. Dy. Regional Commissioner, Variawa Building, Mcleod Road, Karachi.
7. DY. Regional Commissioner, United India Life Building, Esplanade, Madras.
8. All important Chambers of Commerce and Trade Associations.

Mail orders for the catalogue must be accompanied by Money Order or Indian Postal Order.

In addition to the Officers mentioned in the catalogue, permits to view stores located in any area may be obtained from the Regional Officer for that area.

Note: Watch for further announcement regarding Section CPM of Third Catalogue which will contain a further list of stores available for disposal.

ISSUED BY THE DIRECTORATE GENERAL OF DISPOSALS, DEPARTMENT OF INDUSTRIES & SUPPLIES, NEW DELHI



Edited Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press No. 7 Thambu Chetty Street, G T. Madras.